సజావుగా ఎన్నికల విధులను నిర్వర్తించాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు



పార్లమెంటు ఎన్నికలు సజావుగా జరిగేటట్లు తమ విధులను నిర్వర్తించాలని మెదక్ పార్లమెంటు ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సమీర్ మాధవ్ పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం మండలాల్లో బుధవారం పర్యటించారు. గుమ్మడిదలలో ఉన్న ఎస్ఎస్‌టి చెక్‌పోస్ట్, పటాన్‌చెరు పట్టణంలోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పివో మరియు ఏపీవోల శిక్షణ తరగతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న పీవో, ఏపీవోలకు తగు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా ప్రిసైడింగ్ ఆఫీసర్లు హ్యాండ్ బుక్ ను పూర్తిగా చదివి ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికలను విజయవంతంగా, సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేటట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి దేవుజా, పటాన్ చెరు, రామచంద్రపురం, జిన్నారం తహసిల్దార్లు, మాస్టర్ ట్రైనర్స్ అమరేందర్ రెడ్డి, చంద్రారెడ్డి, యోగి బాబు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 1
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
గురువారం | 02 మే 2024 | www.navatelangana.com

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-మునిపల్లి



బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వడ్ల విజయకుమార్‌తో పాటు చిన్నచెల్మెడ, చీలపల్లి కల్లపల్లి బేలూర్, మక్త క్యాసారం, తక్కడపల్లి, అల్లాపూర్ గ్రామాల మాజీ సర్పంచులు విజయ భాస్కర్, వీరన్న పాటిల్, విట్టల్ రెడ్డి, మల్లేశం, మునిరా బేగం సర్దార్, నాగరాణి నారాయణ, మక్త క్యాసారం మాజీ ఎంపీటీసీ శివ చంద్ర కుమార్ పాటిల్, మునిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ సలావుద్దీన్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గరీబోదీన్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. అలాగే పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తించిందన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ప్రతి ఒక్కరిని స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ రోడ్ షోను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-జిన్నారం

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 8న పటాన్చెరులో నిర్వహించ తలపెట్టిన మాజీ సీఎం కేసీఆర్ రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున కదిలి రావాలని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రమైన జిన్నారంలో క్రియాశీలక నేతలు, పార్టీ శ్రేణుల, పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి బుధవారం ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే జీఎంఆర్ దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి విజయానికి మద్దతుగా విస్తృతమైన ప్రచారం చేపట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రిగా కెసిఆర్ నాయకత్వంలో గడపగడపకు గత పదేళ్లుగా జరిగిన అభివృద్ధి వివరించాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమల్లో కాంగ్రెస్ పార్టీ విఫల మైందని, మతతత్వ విధానాలకు కేరాఫ్ అడ్రస్‌గా బీజేపీ నిలిచిందంటూ ఎద్దేవా చేశారు. కాగా కేసీఆర్ రోడ్ షోని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతిరోజు ఇంటింటి ప్రచారం మరింత విస్తృతంగా చేపట్టి మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, రాష్ట్ర నేత వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచులు పులిగిల్ల ప్రకాశం చారి బృందం జిన్నారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజేష్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులుపాల్గొన్నారు.



సురేష్ సెట్కార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మండలంలోని జూకల్, మాధ్వార్, హన్మంత్‌రావుపెట్ గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాకేష్ సెట్కార్‌తో కలిసి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ అదిష్టానం టిక్కెట్ ఇస్తామని ఆఫర్ ఇచ్చినా.. తమకు కాంగ్రెస్ పార్టీతో ఉన్న అనుబంధం వల్ల అందుకు ఒప్పుకోలేదన్నారు. గత తొమ్మిదేండ్లు ఎన్నో కష్టాలు చూశామని.. అప్పుడు ప్రజలందరూ తమ వెంటనే ఉండి ధైర్యం అందించారన్నారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారంలో ఉన్నదని.. ఇప్పుడు మంచిగా అభివృద్ధి చేసుకుందామన్నారు. తనను నమ్మి ఏ విధంగా గెలిపించారో.. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా సురేష్ కుమార్ షేట్కార్‌ను అదేవిధంగా అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్ శశికళ యాదవరెడ్డి, నారాయణఖేడ్ మండల ఇంచార్జ్ శ్రీ పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాకేష్ షేట్కార్, యూత్ నాయకులు సాగర్ షెట్కార్, మాజీ ఎంపీటీసీ పండరీ రెడ్డి, మాజీ పార్లమెంటు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ పటేల్, మండలాధ్యక్షుడు తాహెర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గీతం స్కాలర్ మృణాలీ పోత్ భరేకు పీహెచ్‌డీ

నవతెలంగాణ-పటాన్‌చెరు




గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని ఫార్మసీ విభాగం పరిశోధక విద్యార్థిని మృణాలీ ఎస్.పోత్ భరే పీహెచ్‌డీ పట్టాకు అర్హత సాధించారు. 'పాలీహెర్బల్ ఎక్స్ ట్రాక్ట్ యొక్క యాంటీ న్యూరోడెజెనరేటివ్ యాక్టివిటీ యొక్క ముందస్తు అంచనాలపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పిం చారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాకేష్ బారిక్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ పరిశోధనలో జ్ఞాపకశక్తి కోల్పోయే ప్రభావాలను మూల్యాంకం చేయడం పై దృష్టి సారించినట్టు తెలిపారు. పాలీహెర్బల్ సారం విట్రో, వీవో పద్ధతుల్లో గణనీయమైన యాంటీఆక్సిడెంట్ చర్యను ప్రదర్శించిందన్నారు.. యాంటీ-అల్జీమర్స్ ఎఫెక్ట్ మూల్యాంకనం సమయంలో, చికిత్స చేయని సమూహంతో పోలిస్తే ప్రాదేశిక జ్ఞాపకశక్తి అభ్యాసం, మెమరీ ట్రయల్స్‌లో గణనీయమైన మెరుగుదలతో, పాలీహెర్బల్ సారం చిత్తవైకల్యాన్ని విజయవంతంగా తిప్పికొట్టిందని పరిశోధనలు సూచించినట్టు తెలిపారు. మృణాలీ ఎస్.పోత్ భరే సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్‌డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం,హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీ ఎస్ఆర్ వర్మ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.ఎస్. కుమార్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది తదితరులు ఈ సందర్భంగా ఆమెను అభినందించారు.

పదిలో సాయి కృష్ణవేణి ఉన్నత పాఠశాల ప్రభంజనం

ఆరుగురు విద్యార్థులకు 10 జీపీఏ పాయింట్లు

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేట పట్టణంలోని సాయి కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పదో తరగతి ఫలితాల్లో ఏకంగా ఆరుగురు విద్యార్థులు 10 జీపీఏ పాయింట్లు సాధించి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ ఎన్.నాగరాజు, పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు. పాఠశాల చెందిన అంజలి, నక్షత్ర, ప్రేరణ, సాయి తేజశ్రీ, శాలిని, సృజన్ లు అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో వారిని ప్రత్యేకంగా అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటారు. పారిశ్రామిక వాడలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 10 జీపీఏతో అదరగొట్టారు. పటాన్‌చెరు మండలంలో 20 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు గాను 10 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని ఇస్నాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న కే అనుష 10/10 జీపిఏతో మండల టాపర్‌గా నిలిచింది. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత (బాలికల)కు చెందిన కే లక్ష్మి ముత్తంగి ఉన్నత పాఠశాలకు చెందిన నిశాంత్, లక్డారం ప్రదీప్,బేగంలు 9/7 జీపిఏ తో మెరిశారు. చిట్కుల్ ఉన్నత పాఠశాలకు చెందిన అభినందిని 9/5జిటిఏ సాధించారు. పది ఫలితాలలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థినిలను మండల విద్యాధికారి పిపి రాథోడ్ అభినందించారు. శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రాథోడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్యను బోధించడంతోనే ఉత్తమ ఫలితాలు సాధించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను అభినందించారు.

రెపరెపలాడిన.. అరుణ పతాకం

- ఊరూవాడన మేడే ఉత్సవాలు
- జెండావిష్కరణలు, ర్యాలీలు, సభలు
- శ్రమజీవుల గుండె నిండా మేడే స్ఫూర్తి
- చికాగో పోరును స్మరించుకున్న శ్రామికులు
- కార్పొరేట్, మతోన్మాద అనుకూల బీజేపీ ఓడిద్దాం : చుక్క రాములు
- ఉమ్మడి జిల్లా అంతటా మేడే కార్యక్రమాలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎర్ర జెండాలు రెపరెపలాడాయి. గుండెల నిండా మేడే స్ఫూర్తిని నింపుకున్న శ్రమజీవులు ఎర్ర జెండాలను ఎగరవేశారు. సికాగో పోరాట తెగువను, నేలకొరిగిన అమరుల త్యాగాలను స్మరించారు. 'శ్రమైక్య జీవన సౌందర్యానికి సమానమన్నది లేనేలేదోయి' అంటూ పదం పాడుతూ కదం తొక్కుతూ శ్రామికులమంతా ఒక్కటేనంటూ చాటారు. ఊరూ వాడన మేడే ఉత్సవాలు నిర్వహించారు. పోరాడితే పోయేదేమీలేదు బానిస సంకెళ్లు తప్ప అంటూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే స్ఫూర్తితో కార్పొరేట్, మతోన్మాద అనుకూల బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని ప్రతినబూనారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాల్లోనూ వామపక్షాలు, వివిధ కార్మిక సంఘాలు మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాయి.

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను కార్మికులు, కర్షకులు, శ్రామికులు బుధవారం ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో ఎర్రజెండాలెగిరాయి. వామపక్ష పార్టీలు, ట్రేడ్‌యూనియన్లు మేడేను ఘనం జరిపారు. సీపీఐఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో వేలాది మంది కార్మికులు, శ్రామికులు మేడే ఉత్సవాల్లో పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలో పారిశ్రామిక వాడలన్నీ ఎరుపెక్కిపోయాయి. సంగారెడ్డి, కొండాపూర్, సదాశివపేట, జహీరాబాద్, పటాన్‌చెరు, బొల్లారం, పుల్కల్, హత్నూర, చౌటకూరు, గుమ్మడిదల, జిన్నారం, కంది, నారాయణఖేడ్ ప్రాంతాల్లోని వందలాది పరిశ్రమల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జెండాలు ఎగరవేశారు. కార్మికులంతా మేడే కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సీబీఎల్, కాజ్‌భర్గ్, తోషిభా, పెప్సీ, క్రాన్, శాండ్విక్, రాణేబ్రేక్‌లిన్నింగ్, కిర్బీ, సెనెర్జ్, రాక్‌వుల్, కార్స్‌బెర్గ్, ఎంఎస్ క్రాన్, యూటీ, ఎబీ ఇన్‌బేవ్, మహింద్రా మహింద్రా, ఎంఆర్ఎఫ్‌తో పాటు ఇతర అనేక కంపెనీల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు జరిపారు. జిల్లా వ్యాప్తంగా మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్మికులు, ట్రాన్స్‌పోర్ట్ యూనియన్స్, ఆర్టీసీ కార్మికులు, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్లు, హమాలీ, భవన నిర్మాణ కార్మిక సంఘాలతో పాటు సంగారెడ్డి సీఐటీయూ కార్యాలయంలో జెండావిష్కరణ చేశారు. సంగారెడ్డిలో సీబీఎల్ ఫ్యాక్టరీ నుంచి పీఎస్ఆర్ గార్డెన్ వరకు వందలాది మంది కార్మికులు రెడ్‌షర్ట్స్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పీఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన మేడే సభలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు జిల్లా ఉపాధ్యక్షులు బాగారెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు. జోగిపేటలో నిర్వహించిన మేడే కార్యక్రమాల్లో



సీఐటీయూ జిల్లా నాయకులు విద్యాసాగర్, బొల్లారం, పాశమైలారం, బొంతపల్లి ప్రాంతంలో జరిగిన జెండావిష్కరణలు, ర్యాలీ, సభల్లో సీఐటీయూ జిల్లా కోశాధికారి కె.రాజయ్య, పటాన్‌చెరు ప్రాంతంలో జరిగిన కార్యక్రమాల్లో జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి, నాయకులు వాజీద్, నాగేశ్వరరావు, సదాశివపేటలో జిల్లా నాయకులు ప్రవీణ్, జహీరాబాద్‌లో జరిగిన మేడే వేడుకల్లో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం, సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల రామచంద్రం, సీఐటీయూ జిల్లా నాయకులు మహిపాల్, కంది మండలంలో జరిగిన మేడే కార్యక్రమంలో సీపీఐఎం జిల్లా కమిటీ సభ్యులు నర్సింహులు, కొండాపూర్ మండలంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు. సీపీఐఎం ఆధ్వర్యంలో కేవల్ కిషన్ భవన్‌లో జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు జెండా ఎగుర వేశారు. నారాయణఖేడ్ ప్రాంతంలో జరిగిన మేడే కార్యక్రమాల్లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్, సీఐటీయూ నాయకులు సతీష్ పాల్గొన్నారు. సంగారెడ్డి పట్టణంలో మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున మేడే ఉత్సవాలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మెడికల్ ఎంప్లాయి యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి పాల్గొని ప్రసంగించారు.

మెదక్, సిద్దిపేటలో మేడే..

మేడే ఉత్సవాలను మెదక్, సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. సీపీఐఎం జిల్లా కార్యాలయాల్లో పార్టీ జెండాలను మెదక్ జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం, సిద్దిపేటలో జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ఎగరవేశారు. రామాయంపేట, నర్సాపూర్, కౌడిపల్లి, టేక్మాల్, పాపన్నపేటతో పాటు ఇతర మండలాల్లోని పలు కేంద్రాల్లో సీపీఐఎం జెండాలను ఎగరవేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్మిక సంఘాలు మేడే సందర్భంగా యూనియన్ జెండాలు ఎగరవేశారు. మెదక్ జిల్లా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజ్, జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, కోశాధికారి నర్సిమ్మ, బాలమణి, కడారి నాగరాజు, మల్లేశం ఇతర నాయకులు మేడే కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సిద్దిపేట జిల్లాలో సీపీఐఎం ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని పలు ప్రాంతాలు, చేర్యాల, గజ్వేల్, కొమురవెల్లి వంటి ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో శశిధర్ ఇతర నాయకులు పాల్గొన్నారు. చారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, చేర్యాల, హుస్నాబాద్ ఇతర కేంద్రాల్లో బీడీ, మున్సిపల్, గ్రామ పంచాయతీ, హమాలీ, ట్రాన్స్‌పోర్ట్, ఆస్పిటల్ ఇతర యూనియన్ల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు నిర్వహించగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి, జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య, కోశాధికారి బాస్కర్, సహాయ కార్యదర్శి చొప్పరి రవి ఇతర నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

- మంత్రి దామోదర్ రాజనర్సింహ
- జహీరాబాద్ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి

నవతెలంగాణ-జోగిపేట



అభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని రాష్ట్ర వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. జహీరాబాద్ పార్లమెంటు పరిధిలోని అందోల్ మండలం డాకూర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను, గ్యారెంటీలను అమలు చేస్తున్నామన్నారు. ఆరు గ్యారెంటీల్లో ఐదు గ్యారంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు మంత్రి పిలుపునిచ్చారు. యువతను రెచ్చగొట్టి మత రాజకీయాలను చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తన సత్తానుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పద్మనాభ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శివరాజ్, పీఏసీఎస్ చైర్మెన్ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కళాలి రమేష్ గౌడ్, నియోజకవర్గ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేశం, ప్రవీణ్ కుమార్, నాయకులు మధు సూదన్ రెడ్డి, అశోక్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాజిరెడ్డి, అజయ్, శ్రీనివాస్ రెడ్డి, హనుమాన్లు, శ్రీధర్, మల్లేశం యాదవ్, జనార్ధన్, అనిల్ కుమార్ యాదవ్, శివశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణారెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని హామీ..

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, న్యాయవాది జీఆర్ కృష్ణారెడ్డి కుటుంబానికి అండగా ఉంటానని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హామీ ఇచ్చారు. ఆందోల్ మండలం డాకూర్ గ్రామంలో కృష్ణారెడ్డి మూడో వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్టీకి కృష్ణారెడ్డి సేవలను ఈ సందర్భంగా మంత్రి కొనియాడారు.



ఆటపాటలతో అలరించిన విద్యార్థులు

నవతెలంగాణ-జిన్నారం, ఐడీఏబొల్లారం

మండలం గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలోని నాలుగు అంగన్వాడి కేంద్రాల్లో బుధవారం విద్యార్థులు గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ఆటపాటలతో అలరించారు. పటాన్చెరు సీడీపీఓ చంద్రకళ, సూపర్వైజర్ మీరా, అంగన్వాడీ టీచర్లు, మహేశ్వరి, ప్రేమలత,జ్యోతి, భాగ్యలక్ష్మి విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు. గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలోని అలీనగర్‌తో పాటు 4 అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే సర్టిఫికెట్లను బహుమతులను అందజేశారు.

మే 7 వరకు పాలిటెక్నిక్ దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

పాలిసెట్ అర్హత పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 7 వరకు గడవు ఉన్నదని సంగారెడ్డి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిపార్ట్మెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు మే 24వ తేదీన అర్హత పరీక్షను నిర్వహిస్తారన్నారు. కాగా ఎస్సీ, ఎస్టీలు రూ.250, ఇతరులు రూ.500 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.



మే డే సందర్భంగా అన్నదానం

నవతెలంగాణ-సంగారెడ్డి

మే డే సందర్భంగా సంగారెడ్డిలోని వినయ్ గ్యాస్ ఏజెన్సీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో గ్యాస్ గోదాం వద్ద సీఐటీయూ జెండా ఆవిష్కరించి అనంతరం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినయ్ గ్యాస్ ఏజెన్సీ ఎంప్లాయిస్ నాయకులు ఎంఎస్. జానీ బాయ్, సాయిబాబా, అక్షయ్ కుమార్, నరేష్, ఆబేద్, శ్రీరామ్, నాగరాజ్, పాషా, అఖిల్, సంగమేష్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పత్రాలతో ప్లాట్లు కాజేస్తున్న ముఠాగుట్టు రట్టు

- సుమారు రూ.15 కోట్ల విలువ చేసే ప్లాట్‌లను కాజేసినట్టు గుర్తింపు
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి

నకిలీ ఆధార్, నకిలీ పత్రాలు, నకిలీ ఓనర్, నకిలీ వంశస్తులను సృష్టించి కోట్ల విలువ చేసే ప్లాట్లను కొల్లగొడుతున్న ముఠాను సీసీఎస్ పోలీసులు గుట్టు రట్టు చేశారు. సుమారు రూ.15 కోట్ల విలువ చేసే ప్లాట్‌లను ఆ ముఠా కాజేసినట్టు గుర్తించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఎస్పీ చెన్నూరి రూపేష్ వివరాలు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో భూముల విలువలు పెరగడంతో అక్రమార్కులు అడ్డదారిలో డబ్బులు సంపాదించాలని నకిలీ ఆధార్, నకిలీ పత్రాలను, నకిలీ ఓనర్లను, నకిలీ వంశస్తులను సృష్టిస్తూ అమాయక ప్రజల స్థలాలను కాజేస్తూ ఇబ్బందులకు గురిచేస్తూ తప్పుడు మార్గంలో డబ్బులు సంపాదిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే దుర్గా ప్రసాద్, సుబ్బరావు, రవిగౌడ్ అనే ముగ్గురు వ్యక్తులు కలిసి ఒక ముంఠాగా ఏర్పడ్డారు. జిల్లాలోని అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అమీన్పూర్, రామేశ్వరం బండా ప్రాంతంలో.. గత 20-25 ఏండ్లుగా ఖాళీగా వున్న ప్లాట్ లను గుర్తించి, ఆ ప్లాట్



యొక్క అసలు యజమాని వివరాలు తెలుకుని, రెండు మార్గాల్లో (మోడస్ ఆపరేండి) 1) నకిలీ యజమానిని సృష్టించి అసలు యజమాని పేరు మీదుగా నకిలీ ఆధార్ కార్డు, నకిలీ సెల్ డీడ్, లింక్ డాక్యుమెంట్లను తయారు చేసి ప్లాట్లను అమ్మడం. 2) నకిలీ వంశస్తులను సృష్టించి ప్లాట్లను అమ్మడం చేస్తున్నారు. అందుకోసం బండి దుర్గాప్రసాద్, రవిగౌడ్‌లు చాలా కాలంగా (గత 20-25 సంవత్సరాలు)గా ఖాళీగా ఉన్నా ప్లాట్లను గుర్తించి, ఆ ప్లాట్ యజమానికి సరిపడిన వయస్సు గల వ్యక్తి లేదా మహిళా కావాలి అని సుబ్బారావుతో చెప్పగా.. సుబ్బారావు అమాయక ప్రజలను ఎంచుకొని, వారికి రెండు, మూడు వేల రూపాయలు ఇస్తామని చెప్పి, వారు చెప్పిన రోజు రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు వచ్చి సంతకాలు చేయాలని ఒప్పందం చేసుకుంటారు. అసలు యజమాని పేరు మీద నకిలీ ఆధార్ కార్డ్‌ను తయారు చేసి ప్లాట్లను అతని నుండి వేరే వ్యక్తికి, అతని నుండి మరో వ్యక్తికి ఇలా ఇద్దరు ముగ్గురు పేర్ల మీదికి మార్చి, వేరే వ్యక్తులకు అమ్మి అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించేవారు. మరొక మోడస్ ఆపరేండి నకిలీ వంశస్తులను సృష్టించి అసలు యజమాని మరణించినట్లుగా మరణధ్రువీకరణ పత్రం మరియు యజమాని యొక్క కూతురి క్రింద వేరే మహిళల పేరు మీద ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ సృష్టించి, అతని వంశస్తులైన, కూతురు ఉన్నట్లుగా వేరే మహిళలను సృష్టించి ప్లాట్లను అమ్మి అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించేవారు. ఈ ముఠా నకిలీ ఆధార్, నకిలీ పత్రాలు, నకిలీ వంశస్తులను సృష్టించి, ఇప్పటి వరకు 15 నుంచి 20 ప్లాట్లను అమ్మారని, ఈ ప్లాట్ల విలువ సుమారు రూ.15 కోట్ల వరకు ఉంటుందన్నారు. ఈ విధంగా నకిలీ ఆధార్, నకిలీ పత్రాలు, నకిలీ వంశస్తులను సృష్టించి అమాయక ప్రజల ప్లాట్‌లను కాజేయడంలో రిజిస్టర్ కార్యాలయం వారి నిర్లక్ష్యం కొట్టొచ్చినటట్లుగా కనిపిస్తుందని, వారిపై కూడా చట రిత్యా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలు ఇట్టి విషయంలో జాగ్రత్త వహించాలని, నకిలీ పాత్రల కేటుగాళ్ల వలలో పడకూడదని, ప్లాట్‌ల కొనుగోలు విషయంలో ఒకటి రెండుసార్లు చెక్ చేసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ ప్రెస్ మీట్‌లో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ కిషోర్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, సీసీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే కార్మిక రంగం అభివృద్ధి

నవతెలంగాణ-పటాన్‌చెరు

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే కార్మిక రంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టడంతో పాటు, వేలాది పరిశ్రమలు స్థాపించి లక్షలాదిమందికి ఉద్యోగాలు అందించారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అంతర్జా తీయ కార్మిక దినోత్సవం పురస్కరించుకుని పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని అంబేద్కర్ కూడలిలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని.. బీఆర్‌టీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని వేలాది మంది కార్మికులకు అండగా నిలుస్తున్నామన్నారు. గత పదేండ్లలో వేలాదిమంది స్థానిక కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించ డంతోపాటు పరిశ్రమల యాజమాన్యాలతో చర్చించి మెరుగైన వేతన ఒప్పందాలను అందించామన్నారు. భవిష్య త్తులోనూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, బిఆర్టి యు జిల్లా అధ్యక్షులు శివశంకర్, వ్యవసాయ మార్కెట్ కమి టీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, నర్రా బిక్షపతి, మధుసూదన్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సదాశివపేట : ప్రపంచకార్మిక దినోత్సవం 138వ మేడే శుభాకాంక్షలు తెలియజేస్తూ.. వందల ఏండ్లుగా ప్రపంచ శ్రామికతమైన చెల్లించిన మిత్రుడు త్యాగాల గుర్తుగా అరుణ పతాకం రెపరెపలతో ప్రపంచ వ్యాప్తంగా మేడే వచ్చిందని నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలకు తూట్లు పొడిచి కార్మికుల హక్కులను కాలరాస్తుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. బుధవారం సదాశివపేటలోని స్థానిక పౌరసరఫరాల గోదాంల వద్ద బీఆర్‌టీయూ అనుబంధం సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బాబుమియాతో కలిసి బీఆర్‌టీయూ జెండాను ఎమ్మెల్యేఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో కార్మిక వర్గాలు పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాల చట్టాన్ని.. మోడీ సర్కార్ కంపెనీ యజమానులకు అనుకూలంగా మార్చి వేసిందన్నారు. 44 కార్మిక చట్టాలను సమూలంగా తీసేసి 4 కోడ్‌లుగా విభజించి పెత్తందారులకు కొమ్ముకాస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. బాబుమియా.. మతతత్వ పాలన సాగిస్తున్న బీజేపీని గద్దె దించి కార్మిక చట్టాలను కాపాడుకోవాలన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటీకరించి జాతి సంపదను కార్పొరేట్ సంస్థలకు దారా దత్తం చేస్తున్నారన్నారు. కార్మికుల పని పరిస్థితులను దిగజార్చినందుకు వారి ఉద్యోగ భద్రత సామాజిక బాధ్యతను దెబ్బతీసేందుకు అనేక చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మండలం పాయింట్ అధ్యక్షుడు ఎస్ కెఖుర్షీద్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభు వహీద్, ఔసద్ పాషా, యేసు రత్నం, గోపాల్, మార్కెట్ కమిటీ కార్మికులు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.







నూజివీడు పుష్కల్‌తో దిగుబడి పుష్కలం

నవతెలంగాణ-మిరుదొడ్డి

నూజీవీడు సీడ్స్ వారి పుష్కల్-9153తో వరిలో పుష్కలమైన దిగుబడి సాధించొచ్చని ఆ కంపెనీ ప్రతినిధులు ప్రవీణ్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి తెలిపారు. సిద్దిపేట జిల్లా భూంపల్లి గ్రామంలో రైతు శ్రీనివాస్ సాగు చేసిన పుష్కల్-9153 దొడ్డు రకం వరిసాగును సుమారు 150 మంది రైతులతో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నూజీవీడు సీడ్స్ గత 60 ఏండ్లుగా రైతులకు నాణ్యమైన మరియు ఆధునిక పద్ధతుల్లో వంగడాలను అందిస్తున్నదన్నారు. తద్వార ఖర్చులు తగ్గి.. దిగుబడులు పెరుగుతున్నాయన్నారు. అందులో భాగంగా వచ్చిన పుష్కల్-9153 రకం మంచి ఫలితాలను ఇస్తున్నదన్నారు. అగ్గి తెగులను సమర్థవంతంగా తట్టుకుంటున్నదన్నారు. ప్రతీ కంకిలో అధికల గింజలు ఉండడంతో అధిక దిగుబడులు వస్తాయన్నారు.ఈ రకం వానాకాలం, రబీ రెండు పంటలకు అనువైనదిగా చెప్పుకొచ్చారు. కాబట్టి రైతులు ఇలాంటి విత్తనాలతో పంట సాగు చేసి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
గురువారం | 02 మే 2024 | www.navatelangana.com

పోలింగ్ బూత్ లను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు



నవతెలంగాణ-ఝరాసంగం

ఝరాసంగం మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్‌లను బుధవారం ఎన్నికల పరిశీలకులు గోపాల్ జీ.తీహరి పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ పోలింగ్ బూత్‌లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అయా శాఖల అధికా రులకు ఆదేశించారు. అనంతరం దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని ఆయన సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట ఆర్డీఓ, తహసీల్దార్ సంజీవరావు, ఎంపీడీవో సుధాకర్, సిబ్బంది పెంటారెడ్డి తదితరులున్నారు.

మంత్రి దామోదర్ సమక్షంలోకాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-వట్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, సైన్స్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజనర్సింహ సమక్షంలో మండల మైనార్టీ మాజీ సెల్ అధ్యక్షుడు మహినుద్దీన్‌తో పాటు మరికొందరు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు రమేష్ జోషి, కుమ్మరి పెద్దన్న ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్ నుంచి కాంగ్రెసులో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేండ్లుగా బీఆర్ఎస్‌లో కొనసాగుతూ పార్టీ ప్రతిష్ఠతకు కృషి చేసినప్పటికీ ఎటువంటి గుర్తింపు లభించలేదన్నరు. పేరుకు మాత్రమే పదవులు ఇచ్చారు తప్పా.. పనులను అప్పగించే నిధులు మాత్రం ఇవ్వలేదన్నారు. చోటామోటా నాయకులకు ఓటు బ్యాంకు లేని వ్యక్తులకు ప్రాధాన్యతను ఇచ్చి ఓటు బ్యాంకు ఉన్న నాయకులను మర్చిపోవడం జరిగిందన్నారు. అందుకే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో వడ్ల వీరన్న, దస్తగిరి తదితరులున్నారు.



భూపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ-రామచంద్రాపురం, పటాన్‌చెరు

తెలంగాణ శాసనమండలి మాజీ చైర్మెన్ వెన్నవరం భూపాల్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బొకేను అందజేసి ఘనంగా సన్మానించారు.



గాలి అనిల్ కుమార్ గెలుపు ఖాయం

నవతెలంగాణ-ఝరాసంగం

పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ఘన విజయం సాధిస్తారని ఎమ్మెల్యే మాణిక్ రావు దీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఝరాసంగం మండలంలోని వనంపల్లి, బోజానాయక్ తండా, సిద్దాపూర్, చిలేపల్లి, చిలేపల్లి తండా,కక్కరవాడ, ఝరాసంగం, నర్సాపూర్, కంబాలపల్లి, కప్పాడ్, కొల్లూర్ తదితర గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆయన మాట్లాడారు. జహీరాబాద్ ప్రాంత ప్రజలు శాంతి స్వభావులని, అన్ని పార్టీల వారు కలిసిమెలిసి ఉండి ఎన్నికల సమయంలో ఎవరికి నచ్చిన వారికి వారు స్వచ్ఛందంగా ఓటు వేస్తారని ప్రజలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశం, మాజీ సర్పంచ్ చిన్న సంగయ్య, జగదీశ్వర్, నాయకులు నరసింహ గౌడ్,షేక్ ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.



చెక్‌పోస్ట్‌లో రాకపోకలపై నిఘా పెంచండం

నవతెలంగాణ-న్యాల్‌కల్

లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పోలీస్, రెవెన్యూ ఇతర శాఖల అధికారులు సమిష్టిగా కలిసి విధులు నిర్వహించాలని.. చెక్‌పోస్టుల వద్ద రాకపోకలపై నిఘా పెంచాలని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ గోపాల్, జి.తివారి సంబంధిత అధికారులకు సూచించారు. హుసేల్లి సరిహద్దు చెక్పోస్ట్‌ను తఎన్నికల జనరల్ రెవెన్యూ, పోలీస్ అధికారులతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలింగ్ బూత్‌ల్లో ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సరిహద్దుల్లో వాహనాల రాకపోకల్లో నిరంతరం భద్రత చూసుకోవాలన్నారు. అనంతరం రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ఇప్పటి వరకు చెక్‌పోస్ట్‌ల్లో ఎంత నగదు పట్టుకుని సీజ్ చేశారో అడిగి తెల్సుకున్నారు. కర్నాటక సరిహద్దు కావడంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వెంట ఆర్డీవో రాజు, జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సీఐలు నహిమెద్దీన్, రవి, హద్నూర్ ఎస్ఐ రాముునాయుడు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పది ఫలితాల్లో శాంతినికేతన్, శ్రీవాణి పాఠశాలల విజయకేతనం




నవతెలంగాణ-పటాన్‌చెరు

నిష్టాతులైన ఉపాధ్యాయుల అపార కృషితోనే ఉత్తమ ఫలితాలు సాధ్యమయ్యాయని శాంతినికేతన్, శ్రీవాణి పాఠశాలల కరస్పాండెంట్ వెంకటేష్ అన్నారు. మంగళవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో పటాన్ చెరు పట్టణంలోని శ్రీవాణి హై స్కూల్, జెపి కాలనీలోని శ్రీవాణి ఉత్తమ ఫలితాలను సాధించారు. శ్రీవాణి హై స్కూల్‌కు చెందిన వాసంతి 10 జీపీఏ, అభిషేక 9.5 జిపిఏ, చేహిషిత 9.0 జిపిఏ , శ్రీవాణి హై స్కూల్ కి చెందిన కే లక్ష్మీప్రసన్న 9.8 జిపిఏ, కే సాయి స్పందన 9.5 జిపిఏ, కే మౌనిక 9.5 జిపిఏ, శ్రీనాథ్ నాయక్ 9.5 జీపీఏ లు సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శాలువలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులలో దాగి ఉన్న అపారమైన నైపుణ్యాలను వెలికి తీసి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్న యజమాన్యంను ఈ సందర్భంగా అభినందించారు. కరస్పాండెంట్ వెంకటేష్ మాట్లాడుతూ నిష్టాతులైన ఉపాధ్యాయుల కృషితోనే పది ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఆయన అభినందించారు.

అందోల్ గురుకులలో ఏడుగురికి 10 జీపీఏ




నవతెలంగాణ-జోగిపేట

పదో తరగతి ఫలితాల్లో అందోల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఏకంగా ఏడు మందికి 10 జీపీఏ పాయింట్లు వచ్చాయి. ఈ సందర్భంగా వారిని ప్రిన్సిపల్ సాయి లత, మ్యాస్ లెక్చరర్ డిబి. సతీష్ కుమా ర్, అధ్యాపకు బృందం అభినందించారు. పాఠశాలకు చెందిన పూజ, శైలజ, జ్యోతి, నందిని, మేఘన, స్నేహ, రజితలు 10 జీపీఏ పాయింట్స్ సాధిం చారు. మొత్తం 79 మందికి అందరూ పాస్ అయినట్లు వారు తెలిపారు. అందోల్ ప్రభు త్వ ఉన్న త పాఠశాలలో 75 మందికి 75 మంది పాస్ అయినట్టు ప్రధానోపా ధ్యా యులు దేవిదాస్ తెలిపారు. ఏ. నిహారిక 10 జీపీఏ పాయింట్లు సాధించినట్టు చెప్పారు.

పదిలో వట్‌పల్లి మండల్ టాపర్‌గా సింధుజ



నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని దేవునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 30 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయగా.. మారుమూల గ్రామానికి చెందిన షాద్నగర్ అలియాస్ గట్టుపల్లి విద్యార్థిని సింధుజ 600 మార్కులకు 600 మార్కులు సాధించి 10జీపీఏతో మండల టాపర్‌గా నిలిచింది. నిరుపేద కుటుంబానికి చెందిన సింధుజ 10/10 జీపీఏసాధించడంతో గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఆ విద్యార్థిని అభినందించారు.

కార్మిక హక్కులను కాపాడుకుందాం

- ప్రజాస్వామ్యానికే ప్రమాదమైన కార్పొరేటీకరణ విధానాలను తిప్పికొడదాం
- కార్మిక వ్యతిరక విధనాలను ప్రతిఘటిద్దాం
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు
- పోరాడితేనే హక్కులు సాధ్యం
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే మల్లికార్జున్
- మేడే సందర్భంగా అరుణ పతాకావిష్కరణ





నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రజాస్వామ్యానికే ప్రమాదమైన కార్పొరేటీకరణ విధానాలను తిప్పికొడదామని,కార్మిక హక్కులను కాపాడు కుందామని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలోని శాండ్విక్ పరిశ్రమ వద్ద శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించి, మేడే అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రాణాలను సైతం అర్పించి కార్మికవర్గం సాధించుకున్న హక్కులను.. నేడు నిస్సిగ్గుగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా మార్చివేస్తున్నదని విమర్శించారు. మేడే చిహ్నమైన 8 గంటల పని విధానాన్ని సైతం మార్చి పనిగంటల పెంపునకు ద్వారాలు తెరిచి శ్రమదోపిడీకి పాల్పడుతోందన్నారు. కార్మిక సంక్షేమమాన్ని యాజమాన్యాలకు తాకట్టుపెట్టే నాలుగు లేబర్ కోడ్స్ తేవడమేకాక మేము కార్మికుల పక్షంకాదని ఎర్రకోట సాక్షిగా దేశ ప్రధాని దేశంలో సంపద సృష్టిస్తున్నది కార్పొరేట్స్ అని ప్రకటించడం ద్వారా నిరూపించారన్నారు. శ్రామికులు ఐక్యం కాకుండా వారిని భావోద్వేగాలతో కుల, మత, ప్రాంతాల మత్తులోకి నెట్టడానికి కేంద్ర ప్రభుత్వం వ్యవస్థలను, మీడియాను తన చెప్పు చేతల్లోకి తీసుకుని దుర్వినియోగం చేస్తున్నదని ఆరోపిం చారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా మేడే స్ఫూర్తితో ఐక్య ఉద్యమాల ద్వారా త్రిప్పికొట్టాలని తద్వారా రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలని కార్మికవర్గానికి పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో శాండ్విక్ కార్మిక సంఘం నాయ కులు పి. పాండురంగా రెడ్డి, మనోహర్, వీరారావు, హెచ్. వెంకట్రావు, వి. సదాశివ రెడ్డి, కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు పట్టణంలోని శ్రామిక భవన్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ హాజరై మాట్లాడారు. నిత్య పోరాట స్ఫూర్తి మేడే అని, త్యాగాల కొలిమిలో నుండి పుట్టిందే ఎర్రజెండా అన్నారు. 1886లో అమెరికాలోని చికాగో నగరం హై - మార్కెట్లో 8 గంటల పని విధానం కోసం పెద్ద ఎత్తున పోరాటం చేసి.. లక్షలాది మందితో నిరసన వ్యక్తం చేశారన్నారు. అప్పుడు అక్కడి ప్రభుత్వం ఎలాంటి హెచ్చరికలు చేయకుండా కార్మికులపై కాల్పులు జరపగా ఎంతోమంది కార్మికులు అక్కడే మరణించారన్నారు. రక్తం మడుగులో నిండి ఉన్న ఎర్ర చొక్కాలు తీసి.. వారి పోరాట స్ఫూర్తికి నిదర్శనంగా ప్రపంచవ్యాప్తంగా మేడే రోజున ఎర్రజెండా ఎగరవేస్తున్నారన్నారు. ఆ మహత్తరమైన పోరాటం తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని దినం అమల్లోకి వచ్చిందన్నారు. నేడు పెరిగిన ధరలతో పోల్చి చూస్తే ఒక కార్మిక కుటుంబం బతకాలంటే ఇప్పుడు చెల్లిస్తున్న వేతనాలు ఏ మాత్రం సరిపోవన్నారు. కార్మికులు, కర్షకులు, ప్రజల కోసం కృషి చేయాల్సిన ప్రభుత్వం.. కార్పొరేట్ల లాభాలకు మార్గాల కోసం పని చేస్తున్నదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై మేడే స్ఫూర్తితో.. పార్లమెంటు ఎన్నికల్లో ఓడించి ఇంటికి సాగనంపాలన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే రాజయ్య, పాండురంగారెడ్డి, సీనియర్ నాయకులు వాజిద్ అలీ, అనంతరావు, వివిస్ రాజులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జయకుమార్, రామచంద్ర మూర్తి, మనోహర్, ఎస్ శ్రీనివాస్,మనీరాజు, శాంతకుమార్, మల్లేష్, శ్రీనివాస్, సోమన్న, సంతోష్ కుమార్, తిరుపతి, రోషన్, హఫీజ్ , సుజిత్, రాజశేఖర్, రామ్ రెడ్డిపాల్గొన్నారు.

పాశమైలారం పారిశ్రామిక వాడలో కిర్బీ, హిం జల్ ,పార్లే, వ్యాగ్ వాల్స్, సినర్జీ పరిశ్రమల వద్ద సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య జెండాలు ఆవిష్క రించారు. అనంతరం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మతోన్మాదన్ని ఓడిస్తేనే దేశానికి, ప్రజలకు భవిష్యత్తు అన్నారు. మోడీ మూడోసారి అధికారంలోకి వస్తే దేశంలో ఏమి మిగలదని, సంస్థలను నాశనం చేస్తుందని తీవ్రంగా విమర్శించారు. కాబట్టి పార్ల మెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలన్నారు. ఈ కార్యక్ర మం లో యనియన్ నాయకులు ఎస్ రాజు, శ్రీనివాస్, మ ల్లేష్, రోషన్, సంతోష్ కుమార్, రాజశేఖర్, రాజు, హఫీజ్ , శాంత కుమార్,హరినాథ్, ఏడుకొండలు, విటల్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి, సదాశివపేట : మేడే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి గొల్లపల్లి జయ రాజు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కేవల్ కిషన్ భవనం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయం వద్ద కార్యకర్తలతో కలిసి అరుణపతాకాన్ని ఎగురవేశారు. అలాగే సదాశివపేట అంబేద్కర్ విగ్రహం దగ్గర సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సభలో పాల్గొన్నారు. ఆయా సందర్భాల్లో జయరాజు మాట్లాడుతూ.. నిత్య పోరాట స్ఫూర్తి మేడే అని, త్యాగాల కొలిమిలో నుండి పుట్టిందే ఎర్రజెండా అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత పట్టడం లేదన్నారు. కార్మికులకు అనుకూలంగా ఉన్న చట్టాలను మొత్తం మార్చివేసిందన్నారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ నగరంలో ఏడాది పాటు పోరాటం నిర్వహించి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచిన చరిత్ర రైతులది అన్నారు. మేడే స్ఫూర్తితో రాబోయే కాలంలో కార్మికుల సంక్షేమం, హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తామన్నారు. మేడే సందర్భంగా ఏర్పాటుచేసిన ఆటల పోటీల్లో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు, రేవంత్‌కుమార్, ఆఫీస్ కార్యదర్శి కృష్ణ, బాలరాజు, సాయిలు, మహేష్, మని, పద్మ సదాశివపేటలో ఎంఆర్ఎఫ్ యూనియన్ నాయకులు నర్సింలు, రాజు, సంతోష్, కృష్ణమూర్తి, వేణుగోపాల్, సందీప్ కుమార్, గౌస్, మల్లేష్ పెబ్ పెన్నర్ యూనియన్ నాయకులు ఎస్ శ్రీనివాస్, మల్లేశం, రవి, నాగరాజు, బ్లూ క్రాఫ్ట్ యూనియన్ నాయకులు శ్రీనివాస్, సంజీవరావు, శేఖర్, వీరేశం, చందర్, అంగన్వాడి ఆశయూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : మే డే స్ఫూర్తితో హక్కుల సాధన కోసం ఉద్యమిస్తూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద శక్తులను ఓడిద్దామని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం అన్నారు. జహీరాబాద్‌లో నిర్వహించిన మేడే ప్రదర్శన, సభకు ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. పెట్టుబడి వర్గాలకు మేలు చేస్తూ కార్మికుల పొట్టగొడుతున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని, తమ హక్కుల రక్షణ కోసం పిడికిలి బిగించి అమరులైన పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దావన్నారు. కార్మిక వర్గం కులమతాలకతీతంగా సంఘటితం కావాలన్నారు. పాలకవర్గాలు, పెట్టుబడిదారులు తమ ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని కులం, మతం, ప్రాంతం పేరుట చీల్చేందుకు కుట్రలు చేస్తున్నాయన్నారు. కాబట్టి మేడే స్ఫూర్తితో సంఘటిత పోరాటాలు సాగించాల్సిన అవసరముందన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, వివిధ యూనియన్లు, రంగాల నాయకులు నర్సయ్య, సందీప్ రెడ్డి, నరేష్, గణేష్, యశోద, ఎల్లప్ప, బక్కన్న, పవన్, సుగుణమ్మ పాల్గొన్నారు.

జహీరాబాద్ పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలో మేడేను పురస్కరించుకొని సీపీఐ(ఎం) జెండాను పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.రాంచందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలో కార్మిక కర్షక వర్గాలకు ఎలాంటి హక్కులు లేకుండా.. ఉదయం నుంచి రాత్రి వరకు తీవ్రమైన శ్రమ దోపిడీ చేస్తున్న రోజుల్లో వారి హక్కుల కోసం పోరాడింది కేవలం ఎర్రజెండానే అన్నారు. ప్రజలను చీల్చడం కోసం కుల, మత, ప్రాంత, లింగ, పేర్లతో నేటి పాలకులు విభజిస్తున్నారని.. దీనికి వ్యతిరేకంగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్, తుల్జారామ్, నరేష్, ప్రభాకర్, లక్ష్మణ్, నరసింహులు, ముజాయత్, సలీముద్దీన్, ముత్త బీర్, సంజీవ్, నర్సింలు, పవన్, ఏసయ్య, రత్నయ్య, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : నారాయణఖేడ్ మున్సిపల్ కార్మికులు మున్సిపల్ ఆఫీసు వద్ద, ఆటో డ్రైవర్స్ బసవేశ్వర చౌక్ వద్ద, పొట్టి శ్రీరాములు చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో సీఐటీయూ జిల్లా మాజీ అధ్యక్షులు అలిమేల మానిక్ పాల్గొని సీఐటీయూ, అరుణ పతాకలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్మిక వర్గం అనేక ఏళ్లుగా పోరాడి సాధించుకున్న చట్టాలను మోడీ ప్రభుత్వం లేబర్ కోడల పేరుతో రద్దు చేసిందన్నారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకే యాజమాన్యాల తొత్తుగా వ్యవహరిస్తుందన్నారు..కనీసం వేతనాలు రూ.28,000 లకు పెంచాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ అంగన్వాడి ఆశ మిషన్ భగీరథ మధ్యాహ్న భోజనం గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్మిక రైతు ప్రజా వ్యతిరేక మతోన్మాద మోడీ ప్రభుత్వానికి.. ఈ పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ సీఐటీయూ బాధ్యులు కింది దొడ్డి సతీష్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జంబల్ సంతోష్, మున్సిపల్ యూనియన్ నాయకులు శకుంతల, సుశీల, సుధాకర్ కుమార్, రవి, ఏసు, ఆటో డ్రైవర్ నాయకులు ఖలీల్, శ్రీ చరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మనూర్ మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మే డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరుణ్ కుమార్, రాజ్ కుమార్ సల్మాన్ రాజ్ అంజయ్య సంజు యోహాన్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐడీఏబొల్లారం : పలు పరిశ్రమల ముందు నిర్వహించిన మే డే వేడుకల్లో ఐఎన్టీయూసీ నాయకుడు వి.వరప్రసాద్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పి.లక్ష్మారెడ్డి యూనియన్ జండాలను ఎగురవేశారు. కార్మిక సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు. అనంతరం రామచంద్ర పురం శ్రీ కన్వెన్షన్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐఎన్‌టీయూసీ సమావేశానికి కార్మిక సోదరులతో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎం.పీ అభ్యర్థి నీలం మధు, పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు, స్థానిక నాయకులు చంద్రారెడ్డి, నర్సింహా రాజు, కార్మిక సంఘాల నాయకులు జె.జె సింగ్, లక్ష్మీనారాయణ, జంగిరెడ్డి, నాగి రెడ్డి, రాంచంద్రారెడ్డి, ప్రకాష్ రెడ్డి, సాంబయ్య నర్సింహులు, రాములు, అంజయ్య, తిరుపతి గౌడ్, అశోక రెడ్డి, మధు, రాము, శీను, సతీష్, పద్మ సురేష్, కృష్ణ, ప్రతినిధులు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

బొల్లారం పారిశ్రామిక వాడలోని ఐటీసీ, ఆర్‌డీఎల్ పరిశ్రమల్లో బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు జి.రాంబాబు యాదవ్ జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భముగా మాటల్లాడుతూ మే డే ఆవశ్యకత ను వివరించారు. ఎనిమిది గంటల పని విధానాన్ని పన్నెండు గంటలకు పెంచుతూ, కనీస వేతనం చట్టాన్ని సవరిస్తూ కార్మికులకు రక్షణ కవచంగా ఉన్న కార్మికుల కార్మిక చట్టాలను మార్చడం మూర్ఖత్వ మేనని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కార్మిక వర్గం ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ంలో ఐటిసి జనరల్ సెక్రటరీ సాంబశివ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎస్‌రెడ్డి, ఆర్‌డీఎల్ జనరల్ సెక్రటరీ మల్లారెడ్డి, సుబ్బారావు, ఏంఎస్ శర్మ , ఎంఆర్ఎస్, వీరేష్ పాల్గొన్నారు.

సంగారెడ్డి : అసంబద్ధమైన సీపీఎస్ విధానం రద్దు చేయాలని, మేడే స్ఫూర్తితో హక్కులకై ఉద్యమించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మేడే సందర్భంగా ఉదయం సంగారెడ్డి టీఎస్ యూటీఎఫ్ కార్యాలయం వద్ద అరుణ పతాకం ఆవిష్కరించి మేడే సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి.లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని మండిపడ్డారు. హక్కులను కాపాడుకోవడం కోసం మేడే స్ఫూర్తితో రాబోయే కాలంలో ఐక్య ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు, కోశాధికారి పి. శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి సాయితేజ, జిల్లా కమిటీ సభ్యులు శ్యాంప్రసాద్, విజయానంద్, బి.కిష్టయ్య, ప్రభాకర్, జ్యోతి, అశోక్, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

మే డే సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీసు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద, కొత్త బస్టాండ్ వద్ద ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ మాట్లాడుతూ.. మోడీ పదేండ్ల పాలనలో పరిశ్రమలు మూతపడి.. కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా కుదించి కార్మికులను కట్టు బానిసలుగా చేసే కుట్రకు ఒడిగట్టిందన్నారు. కాబట్టి రానున్న పార్లమెంటు ఎలక్షన్లో మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి ఇంటికి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సాయిలు, జిల్లా సహాయ కార్యదర్శిలక్ష్మి సలీం, జమాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి పట్టణంలో ప్రభుత్వ ఆస్పత్రి, మున్సిపల్, భవనిర్మాణ కార్మికుల అడ్డ, గ్యాస్ గోదాం, చింతలపల్లి, పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ.. సీఐటీయూ నిరంతరం కర్షిక ప్రజా సమస్యలపై పోరాటాల నిర్వహిస్తుందన్నారు. భూమి బుక్తి విముక్తికై సాగిన తెలంగాణ సాయుధ పోరాట వారసులుగా భవిష్యత్తులో అనేక ఉద్యమాలకు రూపకల్పన చేస్తామన్నారు. యూనియన్ నాయకులు సువర్ణ, నర్సింలు, రాజు, సుగుణ, లక్ష్మీనారాయణ, యాదయ్య, శివ, యాదగిరి, శోభ, రమాదేవి, మరియమ్మ, అలీమా, సంగీత పాల్గొన్నారు.

జోగిపేట : జోగిపేటలో మే డే సందర్భంగా పలుచోట్ల కార్మికులతో కలిసి సీఐటీయూ జెండాలను అందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మే డే స్ఫూర్తితో కనీస వేతనం వచ్చేవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు ఉద్యమించాలన్నారు. కార్మికులకు కనీస వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్, చట్టపరమైన సౌకర్యాలు కల్పించే వరకు సీఐటీయూ కార్మికులకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ మండల నాయకులు నాగభూషణం, నాయకులు శేఖర్, మానయ్య, పెంటయ్య, నాయక్, మల్లేశం, నాగరాజు, శివకుమార్, రాములు, ఇందిరా, శేఖమ్మ, మానెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : మే డే సందర్భంగా ఎంఆర్ఎఫ్ పరిశ్రమ, పెబ్ పెన్నర్ కంపెనీ, మున్సిపల్ కార్యాలయం ఎదుట సీఐటీయూ జెండాను పెబ్‌పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులుప్రవీణ్ కుమార్ ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో పేద, ధనిక మధ్య తీవ్రమైన అసమానతలు పెరుగుతున్నాయన్నారు. పనిగంటలు పెంచి.. కార్మికులను బానిసలుగా చేయాలని చూస్తున్న మోడీకి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు.ఎంఆర్ఎఫ్ యూనియన్ నాయకులు నర్సింలు, కృష్ణమూర్తి, సంతోష్‌కుమార్, రాజు, నాగయ్య, విజయ్ వీర్,పెబ్ పెనార్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మల్లేశం, శ్రీనివాస్, రవి, నాగరాజు, మోహన్, శ్రీనివాస్ గౌడ్‌పాల్గొన్నారు.

సదాశివపేటలోని సీపీఐ కార్యాలయం వద్ద పట్టణ కార్యదర్శి వినోద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన ఏఐటియుసి మండల కార్యదర్శి శంకరప్ప మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న హక్కులను నాలుగు కోడ్‌లు మార్చి.. కార్మికులను యాజమాన్యానికి బానిసలుగా చేయడానికి బీజేపీ సర్కార్ ప్రయత్నిస్తున్నదన్నారు. ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు సభలో లేని సమయంలో కొత్త లేబర్ కోడ్లను ప్రవేశపెట్టి కనీసం చర్చలు లేకుండా ఏకపక్షంగా ఆమోదించుకున్నారని ఇది దేశానికి కార్మిక వర్గాలకే ప్రమాదకరమన్నారు. మే డే స్ఫూర్తితో ఐక్య పోరాటాల కోసం కార్మికులు సిద్ధం కావాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వరస సభ్యుడు తాజుద్దీన్, షఫీ అహ్మ ద్ నాయకులు ఆర్ లక్ష్మీ, బుజ్జమ్మ, పెంటన్న, పరమయ్య, సాదిక్ అలీ, ముస్తఫా, సునీత, బాలమని తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : మండల పరిధిలోని కాజిపల్లి పారిశ్రామిక వాడలో టీఐడీసీ పరిశ్రమ వద్ద కార్మికులు సీఐటీయూ శ్రేణులు కార్మిక దినోత్సవ సందర్భంగా పతాకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మండల పరిధిలోని గడ్డపోతారం చెట్ల పోతారం తదితర పారిశ్రామిక వాడల్లో కార్మిక దినోత్సవ వేడుకలు కార్మిక సంఘాలు చేపట్టాయి.

కొండాపూర్ : మండలంలోని వివిధ గ్రామాల్లో మే డే సందర్భంగా ఎర్రజెండాలను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా సీపీఐ(ఎం) కొండాపూర్ మండల కార్యదర్శి కే.రాజయ్య మాట్లాడుతూ.. నేటి పాలకులు కార్మిక కర్షక హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయ డం సరైనది కాదని.. ప్రజానికం మేడే స్ఫూర్తితో హక్కుల సాధనకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ంలోపార్టీ మండల కమిటీ సభ్యురాలు అమూర్తమ్మ, వెంక య్య, ఎన్‌పిఆర్‌డి మండల నాయకులు సుధాకర్, వీవోఎల మండల కార్యదర్శి ప్రవీణ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గోపాల్, నర్సింలు, శీను, బంధయ్య, పార్టీ సభ్యులు రత్నయ్య, అంజయ్య, వినోద, శ్యామమ్మ తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి : మునిపల్లెలో మే డే సందర్భంగా సీఐటీయూ మండల నాయకులు రమేష్ గౌడ్ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మే డే స్ఫూర్తితో కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు దుర్గయ్య గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు నాగరాజు గౌడ్, నాయకులు రాములు గౌడ్, అంజగౌడ్, సంతోష్ గౌడ్, బిక్షపతి గౌడ్, దుర్గేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


















దేశాన్ని పాలించే దమ్ము లేకనే ప్రభుత్వ సంస్థలను అమ్మకం

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే. మల్లేశం

నవతెలంగాణ-హవేలీఘనాపూర్



భారతదేశాన్ని పాలించే దమ్ము లేకనే కేంద్ర ప్రభుత్వ సంస్థలను అమ్మకానికి పెట్టారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే. మల్లేశం అన్నారు .మండల కేంద్రంలో కార్మిక కర్షక ఆధ్వర్యంలో 138వ మేడే ఉత్సవాలను జండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. అనంతరం బూరుపల్లి గ్రామంలో సఫాయి కార్మికులు సుతారి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు నిర్వహించారు. దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వాన్ని పరిపాలించే దమ్ము లేకనే ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు పెట్టుబడిదారులకు అమ్ముతుందని ఎద్దేవా చేశారు. దేశానికి ఆదాయాన్నిచ్చే సంస్థలను కార్పొరేట్ వ్యక్తులకు పెట్టుబడుదారులకు అప్పనంగా బిఎస్ఎన్ఎల్, పోస్టల్, రైల్వే, విమానాశ్రయాలను అమ్మేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి పోరాట స్ఫూర్తి మా మేడ ఉత్సవాల తీర్మానం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ లచ్చా గౌడ్, బి. నాగమణి, ఎం. వెంకట్, ఏ. మల్లేశం, వై. దుర్గ యాదయ్య, శీను తదితరులు పాల్గొన్నారు. ....

నాయిని జలాల్పూర్ లో విషాదం

తాటిముంజల కోసం చెట్టెక్కిన కూలీ మృతి

నవతెలంగాణ-కొల్చారం



మెదక్ జిల్లా కొల్చారం మండలం నాయిని జలాల్పూర్ గ్రామంలో బుధవారం విషాదం చోటుచేసుకుంది. కొల్చారం ఏఎస్సై తారా సింగ్ కథనం ప్రకారం జలాల్పూర్ గ్రామానికి చెందిన కొప్పుల రాములు (60) గత కొన్ని సంవత్సరాలుగా తాటి ముంజలు అమ్ముకుని జీవనోపాధి పొందేవారు. ఇందులో భాగంగానే రోజు మాదిరిగా తాటిముంజల కోసం తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కాళ్ల జారీ కిందపడి అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న కొల్చారం ఏఎస్సై తారా సింగ్ ఘటనాస్థలానికి చేరుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య లక్ష్మి, ఒక కుమారుడు, కూతురు ఉన్నట్లు తెలిపారు. ఇంటికి పెద్దదిక్కుగా ఉన్న రాములు మరణం పట్ల గ్రామస్థులు శోకసంద్రంలో మునిగిపోయారు. భాదిత కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బీఆర్ఎస్ నాయుడు పెద్ద సంజీవులు ప్రభుత్వాన్ని కోరారు.

ఘనంగా మేడే ఉత్సవాలు





















నవతెలంగాణ-మనోహరాబాద్

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలుస్తూ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై కార్మికులందరూ ఐక్యంగా ఉద్యమించాలని మెదక్ జిల్లా గ్రామ పంచాయతీ కార్మిక సంఘం కార్యదర్శి ఆసిఫ్ పేర్కొన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా బుధవారం మనోహరాబాద్ కేంద్రం తో పాటు మనోహరాబాద్ మండలంలోని కుచారం, కాళకల్, ముప్పిరెడ్డిపల్లి కోనయపల్లి గ్రామాల తో పాటు ఇండస్ మెడికేర్ కంపెనీ, కాళకల్ విద్యుత్ ఏ ఈ కార్యాలయం దగ్గర సీఐటీయూ జెండాలను ఎగురవేశారు. మండల కేంద్రంలో జెండా కార్యక్రమంలో పాల్గొన్న గ్రామపంచాయతీ జిల్లా కార్యదర్శి అసిఫ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా రద్దయ్యే వరకు పోరాడాలని, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని, కార్మికులకు కనీస వేతనం 26000 సాధించుకునే వరకు, ప్రభుత్వ రంగాన్ని కాపాడుకునే దిశగా సిఐటియు పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిస్తున్నది. 1886 మే 1 న చికాగో నగరంలోని హే - మార్కెట్లో 8 గంటల పని దినం కోరుతూ లక్షలాదిమంది కార్మికుల ప్రదర్శన పై ఆనాడు పాలకవర్గం ఆదేశాలతో పోలీసులు ప్రదర్శన కారులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపారన్నారు. ఆ పోరాట ఫలితంగానే ఈరోజు 8 గంటల పని దినం చట్టబద్ధం చేయబడిందన్నారు. 1890 మే 1న అమెరికా కార్మిక సంస్థ ప్రతి ఏటా మే 1న కార్మిక దినోత్సవాన్ని జలపాలని పిలుపునిచ్చిందన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు 138 ఏళ్ల క్రితం కార్మికులు సాగించిన పోరాటాల ఫలితంగానే ప్రపంచ కార్మిక వర్గానికి కొన్ని హక్కులు దక్కాయన్నారు. ఆ రోజు నుంచి మేడే కార్మికుల రోజుగా ఏర్పడిందన్నారు. ఆ పోరాటంలో అనేక మంది కార్మికులు ప్రాణాలు అర్పించారన్నారు. కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం 44 రకాల కార్మిక చట్టాలను అన్ని రద్దు చేసిందన్నారు. వాటిని నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించిందన్నారు. కానీ కార్మిక చట్టాలను సవరించడం లేదన్నారు. ప్రభుత్వ రంగమంతా ముఖ్యంగా రైల్వేలు, విద్యుత్, ఆర్టీసీ లాంటి అనేక ప్రభుత్వ రంగాలన్నీ ప్రైవేటు రంగాలకు అప్ప చెప్పేందుకు బీజేపీ పార్లమెంటులో చట్టాలు చేస్తున్నారన్నారు. ట్రాన్స్పోర్ట్ రంగాలలో అనేక మార్పులు తీసుకురావడం ద్వారా ఈరోజు కార్మికులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. ఈరోజు మేడే సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, కార్మికులకు సెలవు ఇవ్వాలన్నారు. కానీ ప్రభుత్వం సెలవు ఇవ్వకుండా అనేక పరిశ్రమలు, ప్రభుత్వ కార్యాలయంలో అసంఘటిత కార్మికులు మరియు కింది స్థాయి కార్మికులతోటి ఈరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు వెట్టి చాకిరి చేస్తున్నారన్నారు. షాపులు కొనసాగుతున్నాయన్నారు. ఒకవేళ ఎవరితోనైనా కార్మికులతో పని చేయిస్తే వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలి. లేదంటే వేతనం ఇవ్వాలి ఆ రకంగా ఈరోజు పరిస్థితులు లేవన్నారు మేడే సెలవులు రద్దు చేస్తే దాని పునరుద్ధరణ కోసం సిఐటియు అనేక కార్మికులను ఐక్యం చేసి అనేక పోరాటాలు చేసిందన్నారు. మండలం లోని కొన్ని పరిశ్రమ లు మేడే రోజు కూడా కార్మికుల చేత చేయించుకుంటున్నాయని వెంటనే లేబర్ అధికారులు తనిఖీలు చేసి ఆ సంస్థల, మీద కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. మేడే సాక్షిగా రేపు రాబోయే రోజుల్లో కార్మికులు పోరాటాలకు సన్నద్ధం కావాలని, అసంఘటిత కార్మికులు ఐక్యం కావాలని సిఐటియు పిలుపునిస్తున్నది అన్నారు. మేడే సందర్భంగా మనోహరాబాద్ మండల కేంద్రం లో పాటు వివిధ రంగాల కార్మికులతో కలిసి సీఐటీయూ జెండాలు వివిధ గ్రామాల్లో ఎగరవేయడం జరిగిందన్నారు , ఈ కార్యక్రమంలో విద్యుత్ రంగ అశోక్, సునీల్, శ్రీను, స్వామి వివిధ రంగాల కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాల్లో కార్మికులంతా ఐక్యమై గ్రామ గ్రామాన నుండి మండల కేంద్రం వైపు ఎర్రజెండాలతో బైక్ ర్యాలీ సిఐటియు మండల కార్యదర్శి గౌరీ ఆధ్వర్యంలో బుధవారం భారీగా తరలివచ్చారు సిఐటియు జిందాబాద్ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదంతో పట్టణమంతా పోరెత్తించారు. గ్రామపంచాయతీ కార్మికులు అమాలి కార్మికులు భవన నిర్మాణ కార్మికులు వారి వారి గ్రామాల్లో సిఐటి జెండాను ఎగరవేశారు. మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద తిక్కల పోచయ్య, బస్టాండ్ ఆవరణంలో సిఐటియు మండల కార్యదర్శి గౌరీ అమాలి కార్మిక సంఘం మండలాధ్యక్షుడు వెంకట్ సిఐటి జెండా ఎగరవేశారు. అనంతరం గౌరీ మాట్లాడారు ఏ ప్రభుత్వం వచ్చిన కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదన్నారు చికాగో నగరంలో 12 గంటల పని దినాన్ని ధర్నాలు చేసి 8 గంటలకు చేసిన ఘనత సిఐటికే దక్కిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యజమాన్యం కు ఊడిగం చేస్తున్నారన్నారు. కార్మికుల శ్రమదోపిడి ఇంకా కొనసాగుతూనే ఉందన్నారు. కార్మికుల పక్షాన సిఐటియు సిపిఎం మాత్రమే పోరాటం చేస్తుందన్నారు. అర్జున్ స్వామి, శంకర్, కుమార్, మల్లేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- నిజాంపేట

కార్మికుల హక్కుల కోసం పోరాట ఫలితమే మేడే అని సిఐటి యు మండల కన్వీనర్ నీలం బాబు అన్నారు. ఆయన ఈ సందర్భంగా నిజాంపేట మండల కేంద్రంలో నీ మార్కెట్ బజారులో నుండి సైకిల్ మోటార్ ర్యాలీ గాంధీ విగ్రహం వరకు సిఐటియు ఆధ్వర్యంలో తీయడం జరిగింది. హమాలీ కార్మికుల గ్రామపంచాయతీ కార్మికుల జెండాలను ఎగురవేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ చికాగో నగరంలో 12 గంటల పని దినాలు ఉండేటివి అని 8 గంటల పని మాత్రమే చేస్తామని కార్మికులు యాజమాన్యాలతో పోరాటం చేయడం జరిగిందని పోరాటంలో ఎంతోమంది కార్మికుల ప్రాణాలు కోల్పోవడం జరిగిందని ఆ పోరాట ఫలితమే మేడేగా జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మాట బాగులు, దండు సురేందర్, జాల నరసింహులు, కొమ్మాట ఎల్లం, గ్రామపంచాయతీ కార్మికులు కారోబార్ కొండల్ రెడ్డి, ఇందిర, బత్తుల రాములు, ఏసు, మైసయ్య, కుమార్, మల్లేశం, నరసవ్వ శ్యామల, ఎల్లవ్వ రాజమణి, నాగవ్వ, తదితర కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-టేక్మాల్

మండల కేంద్రమైన టేక్మాల్ లో సిఐటి జెండాను ఎగరవేశారు. సిఐటియు మండల నాయకులు పెంటయ్య మాట్లాడుతూ, కార్మికులకు కర్షకులకు అండగా ఉండేది సిఐటి ఉందని ప్రపంచ కార్మికుల దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. పని గంటల కుదింపు కోసం పోరాడిన ఆనాటి ఉద్యమ స్ఫూర్తిని నేటి కార్మికులు కూడా అందిపుచ్చుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేకాలను తీసుకువచ్చిన చట్టాలను తిప్పి కొట్టిన ఘనత కార్మికుల ది అని చెప్పారు. కార్మికులందరూ ఐకంగా ఉండి పోరాటాలు తో ఉద్యమాలు చేసి తమ సమస్యలను సాధించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నా కోటి భాస్కర్ భక్తుల, వీరన్న, నిమ్మ రమేష్, సదానందం, పెంటయ్య, లక్ష్మయ్య సాయిలు, ఆశయ, దుర్గమ్మ యాదయ్య, సువర్ణ, చిన్న దుర్గమ్మ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

పెద్ద శంకరంపేటలో బుధవారం మేడే పురస్కరించుకొని ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. పేటలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నగేష్, ప్రసాద్, బాధ్యులు ప్రశాంత్, సురేష్ సాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొల్చారం

మేడే సందర్భంగా మండల కేంద్రమైన కొల్చారం తోపాటు పోతంశెట్టిపల్లి, అంసానిపల్లి, ఎనగండ్ల, సంగాయిపేట్ తదితర గ్రామాలలో బుధవారం సీఐటీయూ జిల్లా కోశాధికారి కె. నర్సమ్మ సీఐటీయూ జెండావిష్కరణలు చేశారు. ఈ సందర్భంగా నర్సమ్మ మాట్లాడుతూ అమెరికా దేశంలోని చికాగో నగరంలో హే బి మార్కెట్ లో 16 గంటల పని దినాన్ని 8 గంటలకు తగ్గించాలని కనీస వేతనం, పని భద్రత కల్పించాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని పోరాటం ప్రారంభమైందన్నారు. నాటి పోరాట స్ఫూర్తి తో ప్రపంచ దేశాలలో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు కొనసాగాయాన్నారు. పోరాటాల ఫలితంగా 8 గంటల పని చట్టం, ఇతర కార్మిక చట్టాలను సాధించుకోవడం జరిగిందని గుర్తుచేశారు. పోరాడి సాధించుకున్న హక్కులను నేడు కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. 8 గంటల పని దినాలను 12 గంటలకు పెంచి కార్మికులకు ద్రోహం చేస్తుందని ఆరోపించారు. కార్మికులు తమ రక్తం దార పోసి శ్రమిస్తే వచ్చే అదనపు లాభం ద్వారానే పెట్టుబడుదారులు సంపద పోగేస్తున్నారని, కార్మికుల అదనపు విలువ పంపిణీ జరగాల్సిందేనన్నారు. కేంద్రంలో 138వ సంవత్సరాల క్రితం కార్మికుల జీవన విధానం ఎలా ఉండో నేడు పాలకుల పాలనలో అదే స్థితికి దిగజరుతున్నాయన్నారు. సాధించుకున్న 8 గంటల పని విధానాలను రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం 12 గంటల పని దినాలను తీసుకురావడం శ్రామికుల శ్రమను దోపిడి చేయడమేనని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షకుల జీవితాలతో చలగాటమాడుతుందని, భవిష్యత్తులో కార్మిక హక్కుల రక్షణ కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. అందుకోసం కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సత్తయ్య హమాలీ కార్మికులు, గ్రామ పంచాయితీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ నర్సాపూర్

ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని బుధవారం నర్సాపూర్ పట్టణంలోని సిఐటియు ఆధ్వర్యంలో వివిధ రంగాల కార్మికులు సిఐటియు జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు మాట్లాడుతూ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని, కార్మికులు కనీస వేతనం 26 వేలు సాధించుకునే వరకు పోరాటం చేయాలన్నారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడుకునే దిశగా సిఐటియు పనిచేస్తుందని అందుకు కార్మికుల సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజా గౌడ్ అన్నపూర్ణ, రాములు, సురేష్, పుష్ప, శంకరయ్య, ఆంజనేయులు, నందు, భీమేష్, రిజ్వన, రమేష్, శుఖుర్, దాసు, అశోక్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట

అమెరికా దేశంలోని చికాగో నగరంలో హే బి మార్కెట్ లో 16 గంటల పని దినాన్ని 8 గంటలకు తగ్గించాలని, కనీస వేతనం, పని భద్రత కల్పించాలని, సిఐటియు నాయకులు ప్రవీణ్ అన్నారు. చేగుంట పట్టణ కేంద్రంలో కార్యాలయం వద్ద మే డే సందర్భంగా బుధవారం పతావిష్కరణ చేశారు. పోరాటం ప్రారంభం అయింది.ఆనాటి పోరాట స్ఫూర్తి తో ప్రపంచ దేశాలలో వెట్టి చాకిరి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు కొనసాగాయాన్నారు. పోరాటాల ఫలితంగా 8 గంటల పని చట్టం,ఇతర కార్మిక చట్టాలను సాధించుకోవడం జరిగిందన్నారు.పోరాడి సాధించుకున్న హక్కులను నేడు కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను కల రాస్తుందన్నారు. 8 గంటల పని దినాలను 12 గంటలకు పెంచి కార్మికులకు ద్రోహం చేసింది కేంద్ర ప్రభుత్వం, కార్మికులు తమ రక్తం దార పోసి శ్రమిస్తే వచ్చే అదనపు లాభం ద్వారానే పెట్టుబడుదారులు సంపద పోగేస్తున్నారని కార్మికుల అదనపు విలువ పంపిణీ జరగాల్సిందేనని అన్నారు కేంద్రంలో 138 వ సంవత్సరాల క్రితం కార్మికుల జీవన విధానం ఎలా ఉండో నేడు పాలకుల పాలనలో అదే స్థితికి దిగజరుతున్నాయన్నారు. సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం 12 గంటల పని దినం తీసుకురావడం అంటే శ్రామికుల శ్రమను దోపిడి చేయడమేనని పెట్టుబడుదారుల కొమ్ముగాయడమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షకుల జీవితాలతో చలగాటమాడుతుందని అన్నారు. భవిష్యత్తులో కార్మిక హక్కుల రక్షణ కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్ర్యమంలో హమాలీ యునియన్ అధ్యక్షులు వెంకటేష్, కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు దొరికినరసింలు, కోశాధికారి చిక్కరి బాలే లింగం, కోశాధికారి కుమ్మరి కుమార్ ,భూపాల్, పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను రద్దు చేసిన బీజేపీ

నాలుగు లేబర్ కోడ్ల రద్దుకు కార్మికులు ఉద్యమించాలి
సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేశం

నవతెలంగాణ-మెదక్



కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లుగా కుదించడం జరిగిందని సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేశం పేర్కొన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా బుధవారం మెదక్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ చౌరస్తా వద్ద సిఐటియు ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లు రద్దయ్యే వరకు పోరాడాలని, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26000 సాధించుకునే వరకు ప్రభుత్వ రంగాన్ని కాపాడుకునే దిశగా సిఐటియు పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిస్తున్నట్లు తెలిపారు. 1886 మే 1 న చికాగో నగరంలోని హే మార్కెట్లో 8 గంటల పని దినం కోరుతూ లక్షలాదిమంది కార్మికుల ప్రదర్శన పై ఆనాడు పాలకవర్గం ఆదేశాలతో పోలీసులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారన్నారు. ఆ పోరాట ఫలితంగానే ఈరోజు 8 గంటల పని దినం చట్టబద్ధం చేయబడిందన్నారు. 1890 మే 1న అమెరికా కార్మిక సంస్థ ప్రతి ఏటా మే 1న కార్మిక దినోత్సవాన్ని జలపాలని పిలుపునిచ్చిందన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు 138 ఏళ్ల క్రితం కార్మికులు సాగించిన సమరశీల పోరాటాల ఫలితంగానే ప్రపంచ కార్మిక వర్గానికి కొన్ని హక్కులు దక్కాయన్నారు. ఆ రోజు నుంచి మే డే కార్మికుల రోజుగా ఏర్పడిందన్నారు. ఈ పోరాటంలో అనేకమంది కార్మికులు ప్రాణాలు అర్పించారన్నారు. కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం 44 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లుగా కుదించిందన్నారు. కానీ కార్మిక చట్టాలను సవరించడం లేదన్నారు. ప్రభుత్వ రంగం అంతా రైల్వేలు, ఆర్టీసీ లాంటి అనేక ప్రభుత్వ రంగాలను ప్రైవేటు రంగాలకు అప్ప చెప్పేందుకు పార్లమెంటులో చట్టాలు చేస్తున్నారన్నారు. ట్రాన్స్పోర్ట్ రంగాలలో అనేక మార్పులు తీసుకురావడం ద్వారా కార్మికులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. మేడే సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, కార్మికులకు సెలవు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ సెలవు ఇవ్వకుండా అనేక పరిశ్రమలు, ప్రభుత్వ కార్యాలయంలో అసంఘటిత కార్మికులు మరియు కింది స్థాయి కార్మికులతో వెట్టి చాకిరి చేస్తున్నారన్నారు. మెదక్ పట్టణంలోని అనేక షోరూంలు, షాపులు కొనసాగుతున్నట్లు తెలిపారు. ఒకవేళ ఎవరితోనైనా కార్మికులతో పని చేయిస్తే వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలి, లేదంటే వేతనం ఇవ్వాలన్నారు. ఆ రకంగా పరిస్థితులు లేవన్నారు. మేడే సెలవులు రద్దు చేస్తే దాని పునరుద్ధరణ కోసం సిఐటియు కార్మికులను ఐక్యం చేసి అనేక పోరాటాలు చేసిందన్నారు. మేడే ఎక్కడైనా షాపులు తెరచి ఉన్నట్లయితే లేబర్ అధికారులు తనిఖీలు చేసి ఆ సంస్థల మీద కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. మేడే సాక్షిగా రాబోయే రోజుల్లో కార్మికులు పోరాటాలకు సన్నద్ధం కావాలని, అసంఘటిత కార్మికులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బసవరాజు, మొయినుద్దిన్, షౌకత్ అలీ, కిష్టయ్య, లోహిత్, అమృతీ, ఫరీద్, అనిల్, అజయ్, శంకర్, ఉషమ్మ, మల్లయ్య, దుర్గా, సత్యం తదితర రంగాల కార్మికులు పాల్గొన్నారు.

కార్మికుల ప్రాణత్యాగాలే మేడే

నవతెలంగాణ-కౌడిపల్లి



లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికుల ప్రాణత్యాగాల పోరాట ఫలితమే మేడే అని సిఐటియు జిల్లా నాయకురాలు నరసమ్మ పేర్కొన్నారు. కౌడిపల్లి మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు సుహాసినిరెడ్డి, జిల్లా నాయకులు చంద్రం కృష్ణ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8 గంటల పని దినాలను కేంద్ర ప్రభుత్వం 12 గంటలు చేస్తూ చట్టం చేసిందన్నారు, కనీస వేతనం పని భద్రత తో పాటు 138 సంవత్సరాల గడుస్తున్న కార్మికుల పరిస్థితి మారలేదన్నారు. అన్ని వర్గాల ప్రజలకు కార్మికులు చమటోర్చి పని చేసినప్పటికీ ప్రమాద బీమా ఈఎస్ ఐ పి ఎఫ్ లేకపోవడంతో పాటు శ్రమదోపిడి చేస్తుందన్నారు. కార్మికుల రక్తంతో తడిసిన జెండానే ఈరోజు మేడేగా జరుపుకుంటున్నామన్నారు. కార్మికుల శ్రమకు సరైన వేతనం ఇవ్వకపోవడంతోనే కార్మికులంతా ఏకమై పోరాటాలు చేశారని గుర్తు చేశారు. పోరాటాల్లో ఎంతోమంది కార్మికులు పోలీసు తూటాలకు బలై ప్రాణాలు విడిచారని గుర్తు చేశారు. పని దినం వేళలు తగ్గించాలని కార్మికులకు సరైన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేసిన కార్మికులపై పోలీసులు కాల్పులలో లక్షలాదిమంది భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలు బలైపోయారన్నారు. విసిగి వేసారిన భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు గొల్ల మల్లేశం, కోశాధికారి నాసర్ ఖాన్, నర్సింలు, బర్ల కృష్ణ, రంగంపేట సురేష్, జావిద్, గౌరి చర్ల నరేందర్, ప్రశాంత్, శ్రీనివాస్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.....

రాయల్ జూనియర్ కళాశాల విద్యార్థిని అభినందించిన కలెక్టర్



మన సంగారెడ్డి జిల్లా నుండి స్టేట్ ర్యాంకు సాధించిన విద్యార్థికి మెహ్రీన్ సుల్తానా శుభాకాంక్షలు తెలియజేశారు.

నవతెలంగాణ-సంగారెడ్డి : రాయల్ జూనియర్ కళాశాల విద్యార్థికి ఇంటర్మీడియట్లో స్టేట్ మొదటి ర్యాంక్ సాధించినందుకు కలెక్టర్ క్రాంతి వల్లూరు సన్మానించి వారికి బొక్కే ఇచ్చి స్వీట్ తినిపించారు. సంగారెడ్డి జిల్లాలో రాష్ట్రంలో మొదటి ఇంటర్మీడియట్ ర్యాంక్ రావడం మన జిల్లాకు కూడా మంచి పేరు తీసుకొచ్చిన విద్యార్థినికి శుభాకాంక్షలు తెలియజేశారు. రాయల్ జూనియర్ కళాశాల గత 6 సంవత్సరాల నుండి జిల్లాస్థాయిలో 95% రిజల్ట్ ప్రతిసారి వస్తుంది 2024 లో రాయల్ జూనియర్ కళాశాల విద్యార్థి ఇంటర్మీడియట్ స్టేట్ మొదటి ర్యాంక్ సాధించింది కళాశాల ప్రిన్సిపాల్ కృపానిధి సపోటా వలనే నేను ఇంత బాగా చదివి రాష్ట్రస్థాయిలో ఫస్ట్ సంగారెడ్డి జిల్లా స్టూడెంట్ గా రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.రాయ ల్ కళాశాల ప్రిన్సిపల్ కృపనిధి సార్ మాట్లాడుతూ రాయల్ జూనియర్ కళాశాల విద్యార్థి ఇంటర్మీడియట్ లో మెహ్రీన్ సుల్తానా అనే విద్యార్థికి 993 మార్కులు వచ్చాయి మా కళాశాల నుండి

పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు

జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్



ఎన్నికల విధులలో పాల్గొంటున్న ఉద్యోగుల సౌకర్యార్థం స్థానిక ఆర్డిఓ కార్యాలయాల్లో, కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 04 నుండి 08 వరకు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి 06-మెదక్ పార్లమెంట్ పరిధిలో ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ కేటాయింపు, అలర్ట్మెంట్ కౌంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోస్టల్ బ్యాలెట్ కేటాయింపు సరైన అవగాహనతో ఈ ప్రక్రియ కొనసాగించాలని, మెదక్ పార్లమెంట్ పరిధిలో ఉద్యోగులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా వారి ఓటు హక్కును సమర్థవంతంగా వినియోగించడానికి సూచనలు చేశారు. కలెక్టర్ స్వయంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించే 13బి, 13సి, కవర్స్ పార్ట్ నెంబర్, సీరియల్ నెంబర్ కరెక్ట్ గా ఉన్నాయా లేదా అనేదాన్ని పరిశీలించారు. నియోజకవర్గానికి సంబంధించిన వారికి ఒక ఫెసిలిటేషన్ సెంటర్, ఇతర నియోజకవర్గం, జిల్లాలకు చెందిన ఉద్యోగులకు వేర్వేరు ఫెసిలిటేషన్ సెంటర్లను నిర్వహిస్తున్నామని, ఆయా కేంద్రాలలో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకొంటున్నారని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగుల సౌకర్యార్థం స్థానిక ఆర్డిఓ కార్యాలయాల్లో, జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పార్లమెంట్ కాన్స్టెన్సీ సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో 14,000 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఆదివారం ఫెసిలిటేషన్ సెంటర్లు పనిచేస్తాయని, ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాసరావు సంబంధిత తహశీల్దార్లు పాల్గొన్నారు.

బీజేపీ,కాంగ్రెస్ జూట మాటలు నమ్మొద్దు

నవతెలంగాణ-మర్కుక్



తెలంగాణ రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం పోరాడే పార్టీ బీఆర్ఎస్ అని, బీజేపీ కాంగ్రెస్ జూట మాటలు నమ్మే పరిస్థితులలో ప్రజలు లేరని మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం యాదవ్, నాచారం ఆలయ మాజీ చైర్మన్ హరిపంతులు అన్నారు. బుధవారం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు రాష్ట్రాల సమస్యలపై అవగాహన ఉండదన్నారు. రాష్ట్రంలో నాలుగు నెలల కింద అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అనతి కాలంలోనే విఫలమైందన్నారు. మాయ మాటలు నమ్మి మోసపోకుండా రాష్ట్రాన్ని ఎవరు సుభిక్షంగా ఉంచుతారో ఆలోచించి ఓటు వెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో అత్మ కమిటి మాజీ డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రామ్మోహన్ రెడ్డి, సలేంద్రం వెంకటయ్య ఉన్నారు.

ఐదు శాతం రెబిట్‌తో ఆస్తి పన్ను వసూళ్లలో రాష్ట్రంలో సిద్దిపేట మొదటి స్థానం

-మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి

నవ తెలంగాణ - సిద్దిపేట



రాష్ట్రంలోని 142 మున్సిపాలిటీలలో ఏప్రిల్ నెలలో ఐదు శాతం రెబిట్‌తో ఆస్తి పన్ను వసుళ్ళలో సిద్దిపేట మొదటి స్థానంలో నిలిచిందని మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ సిద్దిపేట మున్సిపల్ పరిధిలో 35,625 నివాస గృహాలు ఉన్నాయన్నారు. రు 13.75 కోట్లు వసూలు లక్ష్యం ఉందని తెలిపారు. ఏప్రిల్‌లో ప్రభుత్వం 5 శాతం రేబిట్‌తో ఆస్తి పన్ను కట్టడానికి అవకాశం ఇచ్చారన్నారు. దీంతో 8,632 నివాస గృహాల, వ్యాపారస్తులు రూ 5.84 కోట్లు చెల్లించారని తెలిపారు. 43.04 శాతం పన్నులు వసూలు అయినట్లు తెలిపారు. రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడానికి సహకరించిన పట్టణ ప్రజలకు, పనిచేసిన మున్సిపల్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

పదిఫలితాల్లో గాయత్రి వివేకానంద విజయదుందుభి

నవ తెలంగాణ- దుబ్బాక



పదో తరగతి ఫలితాల్లో గాయత్రి వివేకానంద విద్యాలయం విజయ దుందుభి మోగించింది.పాఠశాలకు చెందిన విద్యార్థులు మాధవనేని వైష్ణవి,నేహా నుజ్ హత్, జిగిరి నవీన్ కుమార్ 10 జీపీఏ సాధించారని,పదో తరగతి చదువుతున్న 38 మంది విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.ఈ సందర్భంగా 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

పదవ తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్



మంగళవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో సిద్దిపేట పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల బ్రాంచ్ -2 పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జయ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జయ మాట్లాడుతూ.. శ్రీచైతన్య పాఠశాల బ్రాంచ్-2 లో మొత్తం 15 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించినట్లు తెలిపారు. అదే విధంగా 18 మంది అద్యార్థులు 9.8 జీపీఏ, 17 మంది 9.7 జీపీఏ సాధించారన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను తెలంగాణ శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత మల్లెంపాటి శ్రీధర్, విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య, పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు.

టెన్త్ ఫలితాల్లో సరస్వతి గ్లోబల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

నవ తెలంగాణ- దుబ్బాక



దుబ్బాక పురపాలిక కేంద్రంలోని సరస్వతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. రంశా తబుస్సుమ్,కే.వినూత్న 9.8 జీపీఏ సాధించారని , తమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 24 మంది విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ వెల్లడించారు.

పది ఫలితాలలో విశ్వశాంతి విద్యార్ధిని ప్రతిభ

నవతెలంగాణ-వర్గల్



పదవ తరగతి పరీక్షా ఫలితాలలో వర్గల్ మండలం నెంటూర్ గ్రామంలోని విశ్వశాంతి విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థిని ఎన్. ఆశ్రిత 10 జీపీఏ సాధించగా, ఇద్దరికీ 9.8 జీపీఏ, ఇద్దరికీ, 9.7 జీపీఏ, ఒకరికి 9.5 జీపీఏ, ముగ్గురు9.3 జీపీఏ , ఒకరికి 9.2 జీపీఏ ,ఒకరికి 9.0 జీపీఏ ,ఒకరికి, 8.8 జీపీఏ, ఇద్దరికీ 8.7 జీపీఏ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ దేవి దయాకర్ తెలిపారు. ప్రతి సంవత్సరం 100% ఫలితాలతో వర్గల్ మండలంలో పాఠశాలను ప్రథమ స్థానంలో నిలిపిన విద్యార్థినిని అభినందించారు. విద్యార్థుల విజయానికి కారకులైన ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.

పది ఫలితాలలో వికాస్ హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

నవ తెలంగాణ - సిద్దిపేట

పది ఫలితాలలో పట్టణంలోని వికాస్ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారు. పాఠశాల నుండి 198 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. 10 జీపీఏ పాయింట్లు 17 మంది విద్యార్థులు సాధించారు. శివ గణేష్, వినయ్ చంద్ర, కె. సాయి మాధవ్, బి. నందిని, బి. అశ్విక, బి.సహస్ర, హఫ్సా అన్నీస్, పి. శ్రీజ, ఎం .శ్రీజ, నిఖిత, వర్ష పి.ప్రీతి, జి. సాత్విక, బి. రామ్‌చరణ్ రెడ్డి, కె. చరణ్ కృష్ణ, పి. సిరిని, జి.హాసినిలు 10 జీపీఎఫ్ పాయింట్ లు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ మధు మోహన్ తెలిపారు. 15 మందికి 9.8, 18 మందికి 9.7, ఒకరికి 9.6, 16 మందికి 9.5, 23 మందికి 9.3, 18 మందికి 9.2, 19 మందికి 9 జీపీఏ పాయింట్లు వచ్చాయని, 71 మందికి 9 జీపీఏ పాయింట్ల లోపు వచ్చాయని తెలిపారు. ప్రణాళిక బద్ధంగా చదువు చెప్పడం మూలంగానే అత్యుత్తమ ఫలితాలు వచ్చినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల నిరంతర శ్రమ, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో ఫలితాలు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులందరినీ ఉపాధ్యాయ బృందం, పాఠశాల యాజమాన్యం అభినందించారు.

మే డే స్ఫూర్తితో హెల్త్ క్యాంప్

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్.



మే డేను పురస్కరించుకొని 19వ వార్డులో బుధవారం కౌన్సిలర్ గ్యాదరి రవీందర్, సిరి చిల్డ్రన్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో చదువు కున్న విద్యార్థులకు, 19వ వార్డులో ఉన్న కార్మికుల పిల్లలకు ఉచితంగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. వారికి ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులు కౌన్సిలర్ రవీందర్ సిరి చిల్డ్రన్ హాస్పిటల్ మేనేజ్మెంట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయిరాం ఆసుపత్రి ఎండీ ఇమ్రాన్, బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు బయ్యారం ఇస్తారి, పుట్ల దినేష్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసిన రోజు "మేడే"



నవతెలంగాణ-తొగుట

కార్మికుల హక్కుల కోసం పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన వారి త్యాగఫలితమే "మేడే" అని టీఎస్‌యుఈఈయు గజ్వేల్ డివిజన్ సహాయ కార్యదర్శి, మండల నాయకుడు సిరినేని భూపతి రాజు అన్నారు. బుధవారం ప్రపంచ కార్మిక దినోత్స వం సందర్భంగా తొగుట సెక్షన్ తుక్కాపూర్ సబ్ స్టేషన్ లో తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయి యూనియన్ (సిఐటియు అనుబంధ సంఘం) ఆధ్వర్యంలో జండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ రంగాల కార్మికుల హక్కుల పండుగ మేడే అన్నారు. కార్మికుల శ్రమ దోపిడీని అరికట్టేందుకు, ప్రపంచ శ్రామికులను ఏకం చేసిన రోజు మేడే అని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు భోగా గణేష్, సెక్షన్ నాయకులు రాగుల లక్ష్మణ్, మల్లి కార్జున్, శ్రీకాంత్, రాజేందర్ రెడ్డి, రాకేష్ ,రవీందర్, నరసింహారెడ్డి, అధికం సాయికుమార్ గౌడ్, తది తరులు పాల్గొన్నారు.

పచ్చటి ఆకుల్లో భోజనం పర్యావరణానికి హితం

ఏన్సాన్పల్లిలో ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కార్యక్రమం

నవ తెలంగాణ- సిద్దిపేట అర్బన్

పచ్చటి ఆకులలో భోజనం చేయడం ఆరోగ్యంతో పాటు పర్యావరణానికి కూడా హితంగా ఉంటుందని జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి అన్నారు. బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం ఏన్సాన్పల్లి గ్రామంలో మోదుగు ఆకుల ద్వారా డ్వాక్రా మహిళలచే విస్తారాకుల తయారీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగం పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన నిత్య జీవితంలో ప్లాస్టిక్ వినియోగం వల్ల ఆరోగ్యం, పర్యావరణం పైన ఎలాంటి దుష్పరిమాణాలు ఉంటున్నాయో తెలియ చెప్పారు. సింగల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం నిషేధం, ప్రత్యామ్నాయ వస్తువులను ఎలా వినియోగించు కోవాలి అనే విధానం పై మాట్లాడారు. ఎండా కాలంలో దొరికే మోదుగ ఆకులతో విస్తార్లు తయారు చేసుకోవడం ప్రతి ఇంటిలో శుభకార్యాల్లో వాడుకోవడం వల్ల ప్రజా ఆరోగ్యం, పర్యావరణం బాగుంటుందన్నారు. మోదుగ ఆకులతో చేసిన విస్తార్లలో ఔషధ గుణాలు వుండటం వల్ల మన ఆరోగ్యానికి మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, ఎస్‌బీఎం చెన్నారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఏటి బాబు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



మాయ మాటలు చెప్పి అధికారంలోకొచ్చిన కాంగ్రెస్

నవతెలంగాణ-మర్కుక్



మాయా మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయలేదని మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్, నాచారం ఆలయ మాజీ చైర్మన్ హరిపంతులు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎర్రవల్లిలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపు వాగ్దానాల వల్ల రైతు బంధు, రైతు బీమా రాలేదన్నారు. తులం బంగారంతో కల్యాణ లక్ష్మి, మహిళలందరికీ రూ.2,500 నేటికీ అందలేదన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ కాలేదన్నారు. నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ 10 ఏళ్ల వెనక్కి వెళ్లిందన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల మధ్యలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మ్యాకల కనకయ్య, మాజీ సర్పంచులు లక్కాకుల నరేష్, అప్పాల ప్రవీణ్, అత్మ కమిటి మాజీ డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి, నాయకులు కిష్టారెడ్డి, రామోహన్ రెడ్డి, గీసు మల్లేశం, సలేంద్రం వెంకటయ్య, పరశురాం, శ్రీనివాస్, శ్రీశైలం, ఈటమైన కనకయ్య కృష్ణ,తదితరులున్నారు.

బీఎస్పీ నుంచి కాంగ్రెస్ లో చేరికలు

నవతెలంగాణ -నంగునూరు



నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఎస్పీ నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రంగధాం బాను బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట అసెంబ్లీ కార్యదర్శిగా, నంగునూరు మండలం ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహించారు.పీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి పూజల హరికృష్ణ సమక్షంలో రంగదాం బాను కాంగ్రెస్ లో చేరారు.ఆయన తో పాటు చెప్పాలా అమరేష్, చిట్యాల నవీన్, రంగదాం పరుశరాములు, ఆరుట్ల మహేష్, చెప్పాలా అశోక్, మహంకాళి శేఖర్, రంగధాం రాకేష్, మంద రాజు లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పెట శంకర్, మండల కమిటీ నాయకులు, తిమ్మాయిపల్లి గ్రామ శాఖ కమిటీ సీనియర్ నాయకులు వాల్గాద్రి రవీందర్ రెడ్డి, పిల్లి నారాయణ, చల్లారం నరేందర్ రెడ్డి, మెతుకు లక్ష్మణ్, మల్యాల తిరుపతి, పిల్లి నర్సింలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెరీడియన్ విద్యార్థుల ప్రభంజనం

నవ తెలంగాణ - సిద్దిపేట



పదవ తరగతి ఫలితాలలో మెరీడియన్ పాఠశాల విద్యార్థులు మరోసారి విజయ దుందుబి మోగించారు. వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలగా మెరీడియన్ పాఠశాల నిలిచింది. మొత్తం విద్యార్థులలో 22 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించి జిల్లాలోనే విజయ కేతనం ఎగురవేశారు. తక్కువ మంది విద్యార్థులతో ఎక్కువ 10 జీపీఏలు సాధించిన ఏకైక పాఠశాల మెరీడియన్ పాఠశాల. ప్రతి 10 మంది విద్యార్థులలో ఇద్దరికీ 10 జీపీఏలు, 9.8 జీపీఏ 21 మంది విద్యార్థులు, 9.7 జీపీఏ 17 మంది విద్యార్థులు, 9.5 జీపీఏ 10 మంది విద్యార్థులు, 101 మందికి పైగా విద్యార్థులు 9 జీపీఏ సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన మెరీడియన్స్ ని పాఠశాల యాజమాన్యం సన్మానించి, అభినందనలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్స్ రాజేందర్ రెడ్డి, సౌజన్యలు మాట్లాడుతూ నిరంతర శ్రమ, సరైన ప్రణాళికలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన జరిపించడం వల్లనే జిల్లాలో నెంబర్ వన్ పాఠశాల గా నిలవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు దేవేందర్ రెడ్డి, రాజా వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ లో ప్రైవేట్ పాఠశాలల విజయకేతనం

వతెలంగాణ - హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ లో ఎస్ఎస్ సి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేట్ పాఠశాలల్లోనే 10 జీపీఎ సాధించి విద్యార్థులు విజయకేతనం సాధించారు . హుస్నాబాద్ పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ , సార్ సి.వి.రామన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల,సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో ఎస్ ఎస్ సి లో విజయ కేతనం సాధించాయి. కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో మధుప్రియ 10/10 జీపీఏ సాధించగా విద్యార్థిని, విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారు. పవన్ 9.8, హర్షిత9.8, చరిత 9.8, శ్రీ నిత్య 9.8 సాధించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్సి 2024 లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుని, విద్యార్థులను ప్రిన్సిపాల్ రాజేందర్, కరస్పాండెంట్ శైలేందర్ అభినందించారు. సివి రామన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాఠశాలలో రెడ్డి అమూల్య వడిశెర్ల హర్ష వర్ధన్ 10/10 జీపీఎ సాధించారు. పాఠశాలలో 100 ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో విద్యార్థులు 10 జీపీఏ తోపాటు 100% ఉత్తీర్ణత రావడంతో పాఠశాల కరస్పాండెంట్ కయిత నారాయణరెడ్డి విద్యార్థులను అభినందించారు. సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో ఎస్ ఎస్ సి ఫలితాలలో బి. సాయిరాం, ఎం.శరత్ చంద్ర, పి. నవ్య శ్రీ ముగ్గురు విద్యార్థులు 10 జి పి ఏ సాధించారు. పాఠశాలలో అత్యధిక విద్యార్థులు 9.8, 9.7 జీపీఏ సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ రెడ్డి తెలిపారు. పాఠశాలలో 100% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంపై సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు.

పది ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ విద్యార్థులు

నవతెలంగాణ దుబ్బాక

పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. బుధవారం దుబ్బాకలో మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ వివరాలు వెల్లడించారు.మండల వ్యాప్తంగా 20 ప్రభుత్వ పాఠశాలలకు 13 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణతను సాధించాయని తెలిపారు.6 గురు విద్యార్థులు 10 జీపీఏ సాధించారని,మండల ఉత్తీర్ణత శాతం 98.58 గా నమోదయిందన్నారు.



10 జీపీఏ సాధించిన విద్యార్థులు...

హబ్సిపూర్ ఎంజేపీటీ బీసీ డబ్ల్యూఆర్ బాయ్స్ (మహాత్మ జ్యోతిబా పూలే) - బొమ్మ సందీప్, మోడల్ స్కూల్ విద్యార్థినీలు- కడుదూరి నందిని,తుమ్మ సృజన, టీఎంఆర్ఐఎస్ (మైనారిటీ స్కూల్) - డీ.త్రిషా, జడ్పీహెచ్ఎస్ ధర్మాజీపేట - జీ.భావన, జడ్పీహెచ్ఎస్ పెద్ద గుండవెల్లి - ఎన్.లిఖిత.

ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఎంఈఓ జోగు ప్రభుదాస్,ఎంజేపీటీ బీసీ డబ్ల్యూఆర్ బాయ్స్ ప్రిన్సిపల్ అభ్యారపు రాణి,మైనారిటీ రెసిడెన్సియల్ స్కూల్ ప్రిన్సిపాల్ విమలారెడ్డి,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ టీ.స్వాతి,దుబ్బాక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాయ్స్ ప్రిన్సిపల్ ఏ.సుజాత,లచ్చపేట మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుప్రియ, మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

10 జీపీఏ పాయింట్లు సాధించిన సహస్ర విద్యార్థికి పదివేల ఆర్థిక సాయం

నవ తెలంగాణ - సిద్దిపేట



పదో తరగతి ఫలితాలలో 10 జీపీఏ పాయింట్లు సాధించిన ఉదిత్ కి సహస్ర పాఠశాల చైర్మన్ దరిపల్లి చంద్రం పదివేల రూపాయల నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవతరగతి భవితకు తొలి మెట్టు అని, సమయం వృథా చేయకుండా కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఇంతటి ఫలితాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రావణ్ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలలో తమ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని అన్నారు. 20 మంది విద్యార్థులు పరీక్షలు రాసి 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ప్రణాళిక బద్ధంగా విద్యా బోధన మూలంగానే 10 జీపీఏ పాయింట్లు సాధించినట్లు తెలిపారు. అభిలాష్, అజయ్, రోహిత్, హరిప్రియలు 9.8 జీపీఎ పాయింట్ లు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శాంతికిరణ్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు త్రాగునీటి కష్టాలు లేకుండా చూడాలి

నవతెలంగాణ-మద్దూరు



వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి కష్టాలు లేకుండా అధికారులు చూడాలని మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా చూసుకోలన్నారు. ఉపాధి హామీ పనులు చేసే కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలన్నారు. ఉదయం పూటలనే పనులు చేసే విధంగా అధికారులు చూసుకోవాలని ఆయన కోరారు. గ్రామాలలో కరెంటు కష్టాలు లేకుండా విద్యుత్ అధికారులు చర్యలు చేపట్టాలని. కింది స్థాయి సిబ్బంది ప్రజల నుండి ఒక విద్యుత్ పోల్ ఎక్కితే రూ.1500 రూపాయలు వసూలు చేస్తున్నారని. అలాంటి చర్యలు పాల్పడుతున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్, ఎంపీటీసీలు సమ్మయ్య, నంకు, సత్యకళ, చెట్కూరి కళ్యాణి కమలాకర్ యాదవ్, అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో తిట్లు, ఒట్లు

మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీశ్ రావు.

నవతెలంగాణ -రాయపోల్



నాడు ఓటుకు నోటు అని, నేడు ఓటుకు ఒట్లు లాగా కాంగ్రెస్ సర్కారు మారిందని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు పేర్కొన్నారు. రాయపోల్ మండల కేంద్రంలో రోడ్‌షోలో ఎంపీ అభ్యర్థి పి.వెంకట్రామరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త పథకాలు దేవుడు ఎరుగు, ఉన్న పథకాలు ఆగం చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరిన కేసీఆర్ పై ఇష్టారీతిగా మాట్లాడుతున్నారని, ఇది పద్ధతా అని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల బాండ్‌ను బౌన్స్ చేసిన ప్రభుత్వం పై తిరుగుబాటు చేయాలన్నారు. రుణ మాఫీ, ఆరు గ్యారంటీలను ఆగస్టు 15 లోగా అమలు చేయాలని రేవంత్‌కు సవాల్ విసిరితే సమాధానం లేదన్నారు. నాడు ఓట్ల కోసం ప్రమిసరీ నోట్లు వ్రాసి ఇచ్చారని, నేడు ఓట్ల కోసం దేవుళ్ల మీద ఒట్లు వేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కరువు కాటకాలకు నిలయమైన రాయపోల్ మండలంలో గోదావరి జలాలు పారించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. నాడు ఎడ్లు, నాగలి, నిరుద్యోగ భృతి ఇస్తామని మోసం చేసిన మోసగాడు రఘునందన్‌కు బుద్ధి చెప్పాలన్నారు. ఓటమిని జీర్ణించుకోలేక తనపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్న రఘునందన్ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని ఎంపీ అభ్యర్థి పి. వెంకట్రామరెడ్డి పేర్కొన్నారు. తనపై అక్కసుతో పిర్యాదు చేస్తున్నారన్నారు. ఎడ్లు, నాగలి, నిరుద్యోగ భృతి ఇస్తామని మోసం చేసిన వారికి బుద్ధి చెప్పాలన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు అండగా నిలబడటానికి నెల రోజుల్లో రూ.100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఒక ఫంక్షన్ హాల్ నిర్మించి పేదలకు 1 రూపాయికే ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి, కత్తి కార్తీక, వెంకట నర్సింహారెడ్డి, చిందం రాజ్ కుమార్, రాజిరెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్, ఇప్ప దయాకర్, మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్, మండల ఉపాధ్యక్షులు సత్యనారాయణ పాల్గొన్నారు.

కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నవ తెలంగాణ- దుబ్బాక



అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కార్మిక చట్టాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని దుబ్బాక జూనియర్ సివిల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వేముగంటి తరణి అన్నారు. బుధవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని దుబ్బాక మండల పరిధిలోని హబ్సిపూర్ శివారులో గల శ్రీ లలితా పరమేశ్వరి ఇండస్ట్రీస్‌లో 'జిల్లా న్యాయ సేవాధికార సంస్థ' ఆధ్వర్యంలో నిర్వహించిన 'న్యాయ చైతన్య సదస్సు'లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ...ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ పనిచేస్తున్న కార్మికులు తమ స్వస్థలానికి చెందిన పూర్తి వివరాలను యాజమాన్యానికి అందించాలన్నారు. అనుకోని సంఘటనలు జరిగితే ఈ వివరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, తద్వారా కార్మికులకు చెల్లించాల్సిన పరిహారం సులువుగా పొందే అవకాశం ఉంటుందన్నారు. కార్మికులను నిర్ణీత సమయం వరకు మాత్రమే పని చేయించాలని యాజమాన్యాలకు సూచించారు. పనిచేసే చోటా మహిళా కార్మికులపై వేధింపులు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, అలాగే అపరిచిత లింకులను ఓపెన్ చేసి డబ్బులు పోగొట్టుకోవద్దని,సైబర్ నేరాలపై కార్మికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సదస్సులో దుబ్బాక ఎస్ఐ వీ.గంగరాజు, దుబ్బాక కోర్టు సూపరిండెంట్ సోమశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్,రైస్ మిల్ యజమానులు చింతరాజు,నల్ల శ్రీనివాస్,పోలీసు సిబ్బంది,పలువురు పాల్గొన్నారు.

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే



నవ తెలంగాణ - సిద్దిపేట : యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట సర్కిల్ డివిజన్ ఆఫీస్ ముందు జిల్లా నాయకురాలు ట్రాన్స్కో జేఎల్ఎం శోభారాణి జెండా ఆవిష్కరించారు. మే డే సందర్భంగా కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని కార్మికులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి ఎస్ ఎస్ పి డి సి ఎల్ కంపెనీ అధ్యక్షులు సింగిరెడ్డి చంద్ర రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆర్ అశోక్ , జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు కరుణాకర్, జేఎల్ఎం ,జిల్లా ఉపాధ్యక్షులు కైలాసం , డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కనకరాజు, డివిజన్ నాయకులు సుధాకర్, నవీన్, విష్ణు, కిరణ్, రాజు , కరుణాకర్ , చంద్రం, రాజు, రవి, హరీష్, చంద్రం, సిద్ధం రాజు, రాజిరెడ్డి, గోపాల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలే బుద్ధి చెబుతారు

మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

నవతెలంగాణ -నంగునూరు



ఎన్నికల్లో మోసం చేసిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలే బుద్ధి చెబుతారని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు చెప్పారు.సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో జరిగిన రోడ్డు షోలో మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి తో హాజరయ్యారు.నంగునూరులో వివేకానంద విగ్రహం వద్ద నుండి రోడ్డు షోలో పాల్గొని ప్రజలకు అభివాదం చేశారు.

అంబేద్కర్ సర్కిల్ చౌరస్తాలో

జరిగిన రోడ్డు షోలో హరీశ్ రావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.మతవిశ్వాసలను రెచ్చగొట్టే మాటలు మాట్లాడిన బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు కు ప్రజలే గుణపాఠం చెబుతారని అన్నారు.420 హామిలిచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఒప్పుకున్నట్లే నని ఎట్టిపరిస్థితుల్లో ఓటు వేయవద్దన్నారు.దుబ్బాక లో గుణపాఠం చెప్పారని ఐనా మెదక్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు బుద్ధి రాలేదని చెప్పారు.బీఆర్ఎస్ అభ్యర్థిగా వెంకట్రామిరెడ్డి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి అని తెలిపారు. కేసీఆర్ బస్సు యాత్ర చేస్తే కాంగ్రెస్ పార్టీ, బీజేపీ నాయకులు వణుకు మొదలైందని వాపోయారు. మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీస్సులు మంత్రి తన్నీరు హరీశ్ రావు తో సూచనతో నిరుపేద కుటుంబాలకు సేవ చేయడానికి వచ్చానన్నారు. గ్రామ తాజా మాజీ సర్పంచ్ చౌడుచెర్ల మమతా జయపాల్ రెడ్డి, ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, సొసైటి చైర్మన్లు ఎల్లంకి మహిపాల్ రెడ్డి, కోల రమేశ్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోమాండ్ల రాంచంద్రారెడ్డి, దువ్వల మల్లయ్య, వేముల వెంకట్ రెడ్డి, సంగు పురేందర్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు గోవిందారం రవి, తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, 100 ఓట్ల ఇన్చార్జిలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం | 2 మే 2024 | www.navatelangana.com

మేడే స్ఫూర్తితో ప్రజలు ఉద్యమించాలి

- రెపరెపలాడిన అరుణ పతాకం
- పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద శక్తులను ఓడించాలి
- అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్













నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసే విధంగా మతోన్మాద విధానాలు అనుసరిస్తున్న బీజేపీ పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తుల కొమ్ము కాస్తుందని, పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపు నిచ్చారు. మేడే సందర్భంగా బుధవారం సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యాలయం ఎదుట అరుణపతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ 1886 మే 1న కార్మిక వర్గం 8 గంటల పని దినం అమలు చేయాలని, శ్రమకు తగిన ఫలితం కావాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని పోరాడి సాధించుకున్న హక్కులు నేటికీ ప్రపంచంలోని అన్ని దేశాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. అనేక త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులు, ఉద్యోగులకు ద్రోహం చేసి పెట్టుబడిదారులకు లాభం చేసే విధంగా కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ రంగాన్ని మొత్తం కార్పొరేట్ శక్తులకు అప్పగించి ప్రజల ఆస్తులను అప్పనంగా అప్పగిస్తున్నారాన్నారు. .దేశంలో మతోన్మాద శక్తులు రాజ్యాంగం పై దాడి చేస్తూ ప్రజలపై భారాలూ వేసి హక్కులు హరిస్తున్న బీజేపీని ఓడించాలన్నారు. లౌకిక విధానానికి తూట్లు పొడుతూ మతతత్వాన్ని పెంచిపోషిస్తున్నారని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రపంచ కార్మిక పోరాట స్పూర్తితో భవిష్యత్తులో ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు లౌకిక తత్వాన్ని కాపాడాలన్నారు. కార్మిక హక్కుల సాధన కోసం ఉద్యమించాలన్నారు. ప్రజలపై వేస్తున్న భారాలకు వ్యతిరేకంగా ప్రభుత్వ రంగ పరిరక్షణ కోసం కార్మికులు, ఉద్యోగులు, ప్రజాస్వామ్య వాదులు, లౌకిక శక్తులు అన్ని వర్గాల ప్రజలు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. సిద్దిపేట జిల్లాలోని గ్రామ, గ్రామాన వాడ, వాడల ఎర్రజెండాలు ఎగరవేసి ఐక్యతను ప్రదర్శించిన ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేడే కార్యక్రమంలో సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, దాసరి ప్రశాంత్, జాలిగపు శిరీష నాయకులు కండం సంజీవ్, వంగ రవీందర్ రెడ్డి, కిరణ్ , వెంకటేశం, బాలమణి, అరవింద్, మద్దూర్ యాదగిరి పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్

కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రతిఘటించాలని, కార్మిక చట్టాలన్నింటిని రద్దు చేసిన కార్పొరేట్ మత తత్వ మోడీని లోకసభ ఎన్నికల్లో ఓడించాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. మేడే సందర్భంగా గజ్వేల్ మండలం నియోజకవర్గ వ్యాప్తంగా సీఐటీయూ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జెండాలు ఆవిష్కరణలు జరిగాయి. ఈ సందర్భంగా గజ్వేల్‌లో సీఐటీయూ ఆఫీస్ వద్ద జెండా ఆవిష్కరించిన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో 93 శాతంగా ఉన్న అసంఘటిత రంగం, ఏడు శాతంగా ఉన్న సంఘటిత రంగంలోని కార్మికుల ద్వారానే సంపద సృష్టించబడుతుందన్నారు. కేంద్రంలోని కార్పొరేట్ మతతత్వ మోడీ ప్రభుత్వం సంపద సృష్టి కర్తలు యజమానులు అంటూ తప్పుడు భాష్యాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. కార్మిక చట్టాలు అన్నింటిని రద్దు చేసి దేశంలో ప్రజాస్వామ్యం లేకుండా సమ్మె హక్కు లేకుండా చేసిందని అన్నారు. దేశంలో పర్మనెంట్ వ్యవస్థను తొలగిస్తూ కాంట్రాక్ట్ కార్మికులను హైర్ ఫైర్ విధానంతో యజమానులకు అనుకూలమైన విధానం తయారు చేసిందని విమర్శించారు. మోడీ ప్రభుత్వంలో కార్పొరేట్ అంబానీ ఆస్తులు 600 శాతం, అదాని ఆస్తులు 750 శాతం పెరిగాయన్నారు. గజ్వేల్ మండలంలో మున్సిపల్, భవన నిర్మాణం, హమాలీ, ఆటో డ్రైవర్స్, డైమండ్ లారీ డ్రైవర్ యూనియన్, కార్ డ్రైవర్స్ యూనియన్, గ్రామ పంచాయతీ యూనియన్, విద్యుత్, రానే బ్రేక్ లైనింగ్స్ , లక్ష్మీ బాలాజీ సిరామిక్స్ సంఘాల ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణం, గ్రామాలలో సీఐటీయూ జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి రంగారెడ్డి, రవి వెంకట చారి, ఐలయ్య స్వామి, యాదగిరి కుమారు, కనకయ్య రమేష్ పాల్గొన్నారు.

డిబిఎఫ్ ఆధ్వర్యంలో

శ్రామికులే అసలైన అభివృద్ధి వారసులని గజ్వేల్ మండల్ కేంద్రం లో కార్మికులతో కలిసి కార్మికలోకానికి మేడే సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం ప్రాధాన్యతనివ్వాలని, ప్రభుత్వం అమలుచేసే నూతన పారిశ్రామిక విధానం శ్రామికుల అభ్యున్నతికి దోహదపడలన్నారు.మే డే నాడు కార్మికులు తమ హక్కులను గుర్తుచేసుకోవడం,సమాజానికి వారు చేసిన సేవలను గాను వారికి గుర్తింపునిస్తూ, సన్మానించాలన్నారు.

కోర్ట్ ఆవరణంలో…

మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో గజ్వేల్ కోర్ట్ ఆవరణంలో ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ప్రిన్సిపల్ ఆడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి బి.ప్రియాంక మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం కార్మిక లోకం హక్కుగా సాధించిన సెలవు దినం అని ప్రపంచంలో ఏ మూలనైనా తమ రెక్కల కష్టంతో పనిచేసే వారందరూ కార్మికులే ప్రతి కార్మికుడి సంక్షేమం ముఖ్యమే వారికంటూ కొన్ని హక్కులు ఉన్నాయని వారికంటూ నిర్దిష్ట పనివేళలు ఉన్నాయని రోజూ కష్టపడి విధులు నిర్వహించే శ్రమ జీవుల హక్కుల గురించి అవగాహన కల్పించడానికి, వారు రోజువారీగా చేసే కష్టాన్ని గుర్తించే లక్ష్యంతో ప్రపంచవ్యాప్తంగా మే1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేగా పాటిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు అశోక్ రెడ్డి, వనం భాస్కర్, నర్సింహ్మచారి,శ్రీనివాస్,ఎల్లం, ప్రశాంత్ మొదలగు న్యాయవాదులు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ సిబంది నరసింహ్మ చారి కోర్ట్ సిబంది పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో..

శ్రమ జీవుల శ్రమ దోపిడికి వ్యతిరేకంగా ఎనిమిది గంటల పని దినము కోసం పోరాడి సాధించుకున్న పోరాటంలో అనేక మంది కార్మికులు, కార్మిక నాయకులు ప్రాణాలు అర్పించిన త్యాగాల ఫలితమే "మేడే" అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి అన్నారు. గజ్వేల్‌లోని ఆర్అండ్ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్‌లో హమాలి కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే ఉత్సవానికి ముఖ్యఅతిథిగా బండ్ల స్వామి హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాల్ని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చేందుకు పూనుకుందన్నారు. దీని వల్ల కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోతుందన్నారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం చేసే పోరాటాలలో మేము భాగస్వామ్యం అవుతామని మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం పోరాడాలని వారి మద్దతు తెలిపారు.

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

ప్రపంచ కార్మిక దినోత్సవం 138 మేడే సందర్భంగా సీఐటీయూ జెండాలను సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ సిద్దిపేట మున్సిపల్ ముందు, భవన నిర్మాణ కార్మికుల సంఘం జండాను వెంకటేశ్వర టెంపుల్ ముందు ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలో పార్టీ ఆఫీసు వద్ద జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 138 సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. నాడు పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తూ 8 గంటల పనిని 12 గంటలకు పెంచుతూ నేడు మోడీ ప్రభుత్వం కార్మికులను మళ్లీ పాత విధానం వైపు నెట్టి వేస్తుందని అన్నారు. ప్రతీ కార్మికునికి స్వేచ్ఛ అవసరమని నాడు ఈ స్వేచ్ఛను హరిస్తూ ప్రతి కార్మికునితో 18 గంటలు నిర్బంధంగా పని చేయిస్తుంటే ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ కార్మికులు చికాగో నగరంలో పెద్ద ఎత్తున పోరాటం చేసినారని ఈ పోరాటం నుండి ఎర్ర జెండా పుట్టిందని ఈ పోరాటం విజయం సాధించబడి ఎనిమిది గంటల పని నిర్ణయిమైందని ఇది ప్రపంచవ్యాప్తంగా అమలు జరుగుతుందని దీన్ని నేడు మోడీ బీజేపీ ప్రభుత్వం పని గంటలను 12 గంటలకు పెంచుతూ మళ్లీ పాత విధానం లోకి నెట్టివేస్తున్నారన్నారు. సీపీఎం, సీఐటీయూ నిర్వహించే పోరాటాల్లో కార్మికులు, కర్షకులు,ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో కలిసి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ కార్మిక సంగం జిల్లా కార్యదర్శి రాళ్లబండి శశిధర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చల్లారం తిరుపతిరెడ్డి, సిఐటియు నాయకులు మల్లయ్య, శ్రీనివాస్, కిరణ్, సంజీవ్, జలిగాం శిరీష, టి వెంకేషమ్, చంద్రం, హరీష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని అయా గ్రామాల్లో కార్మికులు మేడే దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు.సీపీఐ(ఎం) అనుబంధ సంఘం సీఐటీయూ అధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించగా భవన నిర్మాణం,గ్రామ పంచాయతీ కార్మికులు,హమాలీ సంఘం నాయకులు సీపీఐఎం జెండాను ఎగురవేసి సంబురాలు జరుపుకున్నారు.

నవతెలంగాణ-నంగునూరు

138 వ మేడే పురస్కరించుకుని నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బుధవారం ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. హమాలి,గ్రామ పంచాయతీ కార్మికులు సీఐటీయూ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల నాయకులు దేవులపల్లి రాజమౌళి,అనరాజు ఎల్లయ్య మాట్లాడుతూ సంఘటితంగా పోరాడితే సాధ్యం కానిది ఏమి లేదన్నారు. ఆయా గ్రామాల్లో భవన నిర్మాణ కార్మికులు,హమాలి సంఘం,గ్రామ పంచాయతీ కార్మికులు మేడే జెండాలు ఎగురవేశారు.మేడే పురస్కరించుకుని స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల కేంద్రంలో కార్మికులు దేవులపల్లి మల్లయ్య, బడె రాజయ్య,చంద్ర ప్రకాశ్, దాసరి కిషన్,తిరుపతి, చంద్రయ్య, శ్రీనివాస్, వెంకట్ నర్సు, బాల్ నర్సవ్వ,అశోక్, ఆయా గ్రామాల తాజా, మాజీ ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో మున్సిపల్ కార్మికులు మేడే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గడిపే సారయ్య మేడే సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. మేడే సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు లేబర్ చట్టాల ప్రకారం నెలకు రూ.26,000 చెల్లించాలన్నారు. బీజేపీ ప్రభుత్వం కార్మికులను పట్టించుకోవడం లేదన్నారు. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా 4 లేబర్ కోడ్ చట్టాలను తీసుకొచ్చారన్నారు. దీంతో కార్మికులకు నష్టం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, కోటి, ప్రశాంత్, వనకర్, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో అమరవీల స్థూపం వద్ద జెండాను ఆవిష్కరించిన సిపిఎం మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం పని గంటలు తగ్గించాలని. కార్మికుల అమరత్వంతో ఏర్పడిన ఎర్రజెండా స్ఫూర్తితో ప్రపంచ కార్మికులంతా ఏకమవ్వాలని దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగించాలని.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్ల రమేష్, ఎండి షఫీ, నారదాసు కనకయ్య, కొండూరు ఎల్ల స్వామి, ఇరుమల్ల రమేష్, పిట్టల నరేష్, రాళ్ల బండి చక్రపాణి, ఇప్పల మల్లేశం, సుమన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

పెరుగుతున్న ధరలకు అనుకూలంగా నెలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని సిఐటియు మండల కన్వీనర్ వసంత డిమాండ్ చేశారు. బుధ వారం మండల కేంద్రంలో మేడే సందర్భంగా గ్రామ పంచాయితి కార్మిక సంఘం నాయకులు మస్కురి శంకర్, ఆశా, అంగన్వాడీ, గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ 1886లో చికాగో నగరంలో హే మార్కెట్లో హక్కుల సాధన కోసం కార్మికులు వీరో చితమైన పోరాటం చేశారన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం 29 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ పెట్టుబడుదారులకు లాభాలు చేకూరుస్తూ కార్మికులకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. దేశంలో స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న వారిని కార్మికులుగా గుర్తించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్మికులు మాధవి, రేణుక, రేఖ, భాగ్య, శ్యామల, జ్యోతి, దేవమ్మ విజయ, సునీత, శోభ, ఆశా కార్మి కుల మండల అధ్యక్షురాలు ప్రావీన, గ్రామ పంచా యతీ కార్మికుల మండల అధ్యక్షుడు మస్కురి శంకర్, నర్సింలు, మాణిక్యం, బాల్ రాజ్, రాములు, శ్యామల, నర్సయ్య, పోచయ్య, సాయిలు, మల్లేశం పాల్గొన్నారు.

నవతెలంగాణ - కొమురవెల్లి

కార్మిక హక్కులను పరిరక్షించుకుందామని సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య అన్నారు. బుధవారం 138వ మేడే సందర్భంగా కొమురవెల్లి మండలంలోని అయినాపూర్‌లో కమ్యూనిస్టు పార్టీ జెండాను భూమయ్య ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమెరికా దేశంలోని చికాగో నగరంలో వెట్టి చాకిరికి గురవుతున్న కార్మికులు ఎనిమిది గంటల పని దినానికి కంపెనీ యజమానులతో జరిగిన ఉద్యమంలో కార్మికులు తమ ప్రాణాలను కోల్పోయి కార్మికుల రక్తంతో పుట్టినది ఎర్రజెండా అని అన్నారు. మేడే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కొమురవెల్లి మండల నాయకులు మల్లం అంజయ్య, డివిజన్ నాయకుడు జంగిలి యాదగిరి, నంగి కనకయ్య, ఎగుర్ల ఎల్లయ్య, గజ్జల సురేందర్, నరసయ్య, మల్లేశం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చిన్నకోడూరు

మే డే సందర్భంగా చిన్నకోడూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో కార్మికులు, కర్షకులు మే డే జెండా ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వ్యతిరేకించి కార్మిక హక్కులను, రైతుల హక్కులను చట్టసభల నుంచి పూర్తిగా తొలగించుకుంటూ అభివృద్ధి ముసుగులో ప్రజలను తప్పుదోవ పట్టించుకుంటూ పాలకవర్గం ఆధిపత్యం చేస్తుందని అన్నారు. గత కొన్ని దశాబ్దాల నుంచి కార్మికులు, రైతులు, కూలీలు కొట్లాడి సాధించుకున్న చట్టాలను మోడీ ప్రభుత్వం చట్టసభలలో ఎటువంటి చర్చలు జరపకుండా ఉత్పత్తి శ్రమజీవుల పొట్టన కొడుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రానున్న రోజుల్లో కార్పొరేట్ పెట్టుబడిదారీ విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చల్లారపు తిరుపతిరెడ్డి, బంక రాజయ్య, బాలయ్య, యాదగిరి, సుధాకర్ రెడ్డి, రంగయ్య, లచ్చయ్య, మల్లయ్య, కత్తి సత్తయ్య, చంద్రయ్య కిషన్, శంకరయ్య, పోచయ్య పాల్గొన్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట

కార్మికులందరూ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడితేనే విజయం సాధిస్తామని బిఎస్ఆర్‌కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం అన్నారు. మేడే సందర్భంగా పట్టణంలో 14 రంగాల కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఓ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు పథకాలను ఇస్తున్నట్లు ప్రకటించి ఒకటి కూడా నెరవేర్చడం లేదని అన్నారు. అందరం ఐక్యంగా ఉన్నప్పుడే హక్కుల సాధన జరుగుతుందన్నారు. పని ప్రదేశాలలో ప్రమాదాలు జరిగితే ప్రభుత్వం నుండి ఎక్స్ గ్రేషియా అందాలంటే తప్పకుండా ప్రతి ఒక్కరు లేబర్ కార్డును కలిగి ఉండాలని అన్నారు. లేబర్ కార్డు మూలంగా అనేక ప్రయోజనాలు ఉన్నాయని, వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియం చేసుకోవాలని అన్నారు.

హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో మేడే

పట్టణంలోని హెచ్ఎంఎస్ బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడేను పురస్కరించు కొని జెండా ఆవిష్కరించారు. జిల్లా బీడీ కార్మిక సంఘం అధ్యక్షులు ఇదారి మల్లేశం మాట్లాడుతూ కార్మికులకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం కార్మికులకు ఇబ్బదులుకు గురిచేస్తూ, కార్మికచట్టాలను కాల రాస్తున్నారని అన్నారు. ఐక్యంగా ఉండి కార్మిక హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బీడీ కార్మిక సంఘం నాయకులు మధు, లక్ష్మణ్, రాములు, స్వామి, కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

కార్మికుల త్యాగ ఫలితమే మేడే అని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తునికి మహేష్ అన్నారు. బుధవారం నారాయణరావుపేట మండల కేంద్రంలో హమాలి, సూతరి సంఘాల ఆధ్వర్యంలో సీఐటీయూ జెండా ఆవిష్కరించి మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తునికి మహేష్ హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల గత 30, 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగ భద్రత లేదని గత ప్రభుత్వం తీసుకొచ్చిన మల్టీపర్పస్ వర్కర్ విధానంతో పంచాయతీ కార్మికులు విరామం లేకుండా సేవలందిస్తున్న కనీస వేతనాలు అమలు కావడం లేదని రాష్ట్రంలో అనేక పంచాయతీలో పెండింగ్ వేతనాలు ఉన్నాయని వేతనాలు సరైన సమయానికి అందక కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. కార్మిక వర్గ ఐక్యత కోసం సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడుతున్న సంఘం సీఐటీయూ అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల సీనియర్ నాయకులు పోచంపల్లి భిక్షపతి, మహంకాళి నర్సింహులు, హమాలి కార్మికులు, సూతరి సంక్షేమ సంఘం సభ్యులు గ్రామ పంచాయతీ కార్మికులు బాలు,శ్రీకాంత్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ - కొండపాక

మండల పరిధిలోని వెలికట్ట, అంకిరెడ్డిపల్లి గ్రామాలలో 138వ ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా హమాలీ, భవన నిర్మాణ కార్మిక సంఘం, గ్రామ పంచాయతీ కార్మికులు, యుఈఈయు, జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి కొండపాక మండల కార్యదర్శి అమ్ముల బాలనర్సయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చికాగోలో జరిగిన ప్రపంచ కార్మికుల నెత్తుటి మరకలకు సాక్షిగా ఎర్రజెండా ఆవిర్భావము జరిగిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయన్నారు. కొండపాక మండలంలోని వెలికట్ట, అంకిరెడ్డి పల్లి, దర్గా, బందారం, దుద్దెడ, రవీంద్ర నగర్ గ్రామాలకు సాగునిరు కాల్వలు నిర్మాణం చేయాలనీ అన్నారు. లేనిచో పెద్ద ఎత్తున పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని అన్నారు. ఉమ్మడి మండలంలోని వెలికట్ట, అంకిరెడ్డి పల్లి, దర్గా, బందారం, దుద్దెడ, రవీంద్ర నగర్ మర్పడ్గ, సిర్సనగండ్ల, తిమ్మారెడ్డిపల్లి, మేదినీపూర్, మాత్ పల్లి, మంగోల్, తిప్పారం, కుకునూర్పల్లి, కొనాయపల్లి గ్రామాలలో జెండావిష్కరణలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమలలో ముడోజు కనకాచారి, తాటోజు రవీంద్ర చారి, బర్మ కొమురయ్య, కొమురవెల్లి కనకయ్య, జగపతి నాగులు, గుమ్మడి లింగయ్య ఎర్రబోయిన చంద్రయ్య, కనకయ్య, మర్యుక్ పోశయ్య, పోటోల్ల నరహరి, లష్కరే నర్సింలు, మిద్దె కిష్టయ్య, రామచంద్ర, అంజయ్య, సత్తయ్య అయిలయ్య, తిరుపతి పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంతోపాటు మండలంలోని తీగలకుంటపల్లి, కూరెళ్ళ, వింజపల్లి, చెంచల్‌చెర్వుపల్లి, పరివేద, కాచాపూర్, సముద్రాల, శ్రీరాములపల్లి, నారాయణపూర్, గొట్లమిట్ట, వెంకటేశ్వరపల్లి, మైసంపల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాలలో బుధవారం మేడే ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండాను ఎగురవేసి ఘణంగా వేడుకలు నిర్వహించారు. ఆదర్శ హామాలి సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, తాపీ కార్మిక సంఘం, ఎలక్ట్రికల్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆయా సంఘం అధ్యక్షుల చేతుల మీదుగా జెండాను ఎగురవేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం, శ్రమకు తగిన వేతనం ఇవ్వాలని కోరుతూ చికాగోలో జరిగిన మారణహోమంలో ఎందరో కార్మికుల అసువులు బాసారని వారి జ్ఞాపకార్థం జరుపుకోనె పండుగనే ఈ మేడే అని వారన్నారు. ఈ కార్యక్రమాలలో మండల వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బండారి రమేష్, నాయకులు ర్యాగటి బాబు, వేల్పుల జాన్, కొంకటి దామోదర్, బత్తుల రాంచంద్రం, ఆరె జగదీష్, బండ స్వామి, నిమ్మనగొట్టు వీరన్న, బండారి శ్రీనివాస్, కమలాకర్‌రావు, మ్యాకల సంపత్, రాజు, తిరుపతి, ప్రభాకర్, ఎల్లయ్య, బిక్షపతి, ప్రసాద్, గుర్రం రాజిరెడ్డి, మధు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-సిద్దిపేట

మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా సిద్దిపేట టిఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎన్. రాజయ్య, రీజినల్ కార్యదర్శి శేషు, డివిజనల్ కార్యదర్శి బి.ఎస్. గౌడ్, ఎల్ హెచ్ రవీందర్, మహిపాల్ రెడ్డి, యాదయ్య, రాములు, అహ్మద్ హుస్సేన్, సత్తయ్య, కనకయ్య, శ్రీనివాస్, రమేష్, కె.డి. రెడ్డి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - కొమురవెల్లి

కార్మిక హక్కుల సాధనకు కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి పిలుపునిచ్చారు. అయినాపూర్‌లో మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించారు. మర్రి ముచ్చాలలో పార్టీ సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి , రాంసాగర్‌లో తాడూరి రవీందర్‌ల ఆధ్వర్యంలో 138వ మేడే సందర్భంగా జండాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికులకు తీరని ద్రోహం చేసిందన్నారు. కార్మిక చట్టాల అమలు కొరకు కార్మికులంతా ఐక్యంగా ఉండాలన్నారు. అసంఘటిత రంగ కార్మికుల రక్షణకు ప్రత్యేక చట్టాలు రూపొందించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, తేలు ఇస్తారి, వుల్లంపల్లి సాయిలు, కానుగుల రాజు, దండు రవి, తేలునర్సింలు, దండు బాల్ నర్సు, అకేం కనకయ్య, దండు ఎల్లయ్య, మెతుకు రమేష్, నీల భిక్షపతి, తాడూరి నరేష్, దువ్వల వెంకటేశం, తాడూరి భారత్ కుమార్, ప్రవీణ్, తాడూరి అరుణ్ కుమార్, హరిబాబు, తాడూరి దినేష్, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-ములుగు

ములుగు మండలంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్షులు నాగేష్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. నాగేష్ మాట్లాడుతూ ప్రపంచ కార్మికదినం మేడే స్ఫూర్తితో కార్మిక హక్కులను రక్షించుకోవాలని, అందుకు మే 13న జరుగుతున్న ఎన్నికల్లో కార్మికవర్గ నాయకులను గెలిపించుకోవాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న కార్మికవర్గం పండుగ మేడే విజయవంతంగా జరుగుతుందన్నారు. కార్మికరాజ్యం వచ్చినప్పుడే కార్మికులకు పూర్తి హక్కులను రక్షించుకోలగుతామని, పటిష్టంగా అమలు జరుగుతాయన్నారు. ప్రస్తుతం నరేంద్రమోడీ ప్రభుత్వం ఇప్పటికే కార్మికులకు ద్రోహం చేసే విధంగా కార్మికచట్టాలన్నీ యజమానులకు అనుకూలంగా మార్చి వేసిందన్నారు. దేశంలో ఉండే ప్రభుత్వరంగ సంస్థలను సైతం అంబానీ, అధానీ, జిందాల్ వంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందన్నారు. రాజ్యాంగ హక్కులకు భంగం కలిగిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో కార్మిక లేబర్‌కోడ్స్ రద్దుచేస్తామని, కనీసవేతనాలు అమలు చేస్తామని చెబుతున్న సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, ఆప్ పార్టీలతో కూడిన ఇండియా కూటమిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నాగేష్ దశరథ వీరేశం పోచయ్య మల్లేష్ బాగమ్మ కనకరాజు లక్ష్మి బిక్షపతి గణేష్ లక్ష్మీ నరసయ్య స్వామి ఆగమయ్య తదితరులు పాల్గొన్నారు

నవ తెలంగాణ-రాయపోల్

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలలో కార్మికులందరూ ఎఐటియుసి, సిఐటియు కార్మిక సంఘాల అధ్వర్యంలో బుధవారం జెండా ఆవిష్కరణ చేసి మే డే ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మిక సంఘం మండల అధ్యక్షులు గూని భరత్ మాట్లాడుతూ పెట్టుబడిదారి వ్యవస్థకు వ్యతిరేకంగా కార్మిక వర్గం నినదించిన రోజు మేడే అని అన్నారు. కార్మికులందరూ ఐక్య ఉద్యమాల ద్వారానే వారి హక్కులను సాధించుకోగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు నర్సయ్య, గూని ఎల్లవ్వ,బోడ ఎల్లం, తుడుం లక్ష్మిటెంకం పెట నర్సింలు, రామారం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దుబ్బాక

1886 లో చికాగో నగరంలోని హే మార్కెట్ లో హక్కుల సాధన కోసం పోరాడుతున్న కార్మికులపై పెట్టుబడుదారులు, ప్రభుత్వం కలిసి పోలీసులచే కాల్పులు జరిపించి అనేకమంది కార్మికులను పొట్టన పెట్టుకున్నారని, మరణించిన అమరవీరుల స్ఫూర్తితో వీరోచితమైన పోరాటం చేసి ప్రపంచవ్యాప్తంగా మేడే దినోత్సవం జరుగుతుందని సీఐటీయూ సిద్దిపేట జిల్లా కోశాధికారి జీ.భాస్కర్ అన్నారు. వారి పోరాట ఫలితంగానే ప్రపంచవ్యాప్తంగా కార్మికులకు 8 గంటల పని విధానం,యూనియన్లు పెట్టుకునే హక్కు, వేతనాలు, రోజువారి కూలీలు పెంచుకునే బేరాసారాల హక్కు లభించిందని గుర్తు చేశారు. బుధవారం సిద్దిపేట జిల్లా దుబ్బాక పురపాలిక కేంద్రంలో బస్టాండ్ వద్ద సీఐటీయూ సిద్దిపేట జిల్లా కోశాధికారి జీ.భాస్కర్, సీఐటీయూ కార్యాలయం ముందర సీఐటీయూ దుబ్బాక టౌన్ కన్వినర్ కొంపెల్లి భాస్కర్‌ల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కావించారు. దుబ్బాక మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో, మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో హమాలి,భవన నిర్మాణ,ఇతర రంగాల కార్మికుల ఆధ్వర్యంలో సీఐటీయూ జెండా ఆవిష్కరణలు చేసుకొని మేడే సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశంలోని బీజేపీ ప్రభుత్వం 29 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ పెట్టుబడుదారులకు లాభాలు చేకూరుస్తూ కార్మికుల అన్యాయం చేస్తుందని విమర్శించారు.వీటివల్ల యూనియన్ పెట్టుకునే హక్కు,సమ్మె చేసే హక్కు పూర్తిగా రద్దవుతుందన్నారు. మేడే స్ఫూర్తితో దేశంలోని కార్మిక వర్గం కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ మతోన్మాద బీజేపీని ఈ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సింగిరెడ్డి నవీన, సీఐటీయూ వివిధ రంగాల కార్మికులు బత్తుల రాజు, ఎలెందర్, కిషన్,శ్రీను, నాగరాజు, ఆనందం, రవి, శివకుమార్, వెంకటస్వామి, నర్సింలు, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

































మార్కులు తక్కువొచ్చాయని మందలించడంతో..

ఇంటినుంచి పారిపోయిన టెన్త్ విద్యార్థి



నవతెలంగాణ-జహీరాబాద్

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మార్కులు తక్కువగా వచ్చాయని తల్లిదండ్రులు మందలించడంతో.. ఓ విద్యార్థి ఇంటినుంచి పారిపోయాడు. ఈ ఘటన అర్జున్‌నాయక్‌తాండాలో జరిగింది. జహీరాబాద్ రూరల్ ఎస్ఐ ప్రసాద్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. అందులో తక్కువ మార్కులు ఎలా వచ్చాయని తల్లిదండ్రులు మంద లించినందున విద్యార్థి ఇంటి నుంచి బ్యాక్ తీసుకొని వెళ్ళిపోయి కనిపించకుండా పోయినాడని వారి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేర కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నామని తెలిపారు. ఆయన కథనం ప్రకారం అర్జున్‌నాయక్ తండాకి చెందిన జటోత్ పృథ్వి నాయక్ పెద్దాపూర్‌లోని ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్లో పదో తరగతి చదివాడు. అయితే మంగళవారం వెలువడిన ఫలితాల్లో 8.7 జీపీఏ సాధించాడు. కాగా వారి కుటుంబ సభ్యుల్లోమిగతా పిల్లలు 9జీపీఏ, అంతకు పైన గ్రేడింగ్ సాధించారు. ఈ విషయమై మార్కులు ఎందుకు తక్కువ వచ్చాయ ని అతడి తల్లిదండ్రులు మందలించారు. దాంతో తీవ్ర మనస్తాపానికి గురైన అతడు మంగళవారం మధ్యాహ్నం సుమారు మూడు గంటల సమ యంలో ఇంట్లో చెప్పకుండా బ్యాగు తీసుకుని ఇంటి నుంచి పారిపోయా డు. కుటుంబ స భ్యులు బంధువుల వద్ద, చుట్టుపక్కల వారి దగ్గర వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. ఈ మేరకు బుధవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాలుడి తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారని.. కేసు నమోదు చేసుక ుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ఎవరికైనా బాలుడి ఆచూకీ తెలిస్తే.. జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వాలన్నారు.

కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు టీఎస్ఐడీసీ మాజీ చైర్మెన్ మహ మ్మద్ తన్వీర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండు వా కప్పి తన్వీర్ సాదరంగా ఆహ్వానించారు.

పది ఫలితాల్లో మెరిసిన కుసుమాలు

నవతెలంగాణ-ఝరాసంగం

మండల వ్యాప్తంగా 459 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 447 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 12 మంది విద్యా ర్థులు ఫెయిల్ అవ్వడంతో 97.38 శాతంగా ఉత్తీర్ణత సాధించినట్లు విద్యా శాఖ గణాంకాలు తెలుపుతున్నాయి.ఎంజెపిటిబిసిడబ్ల్యూఆర్ఎస్ బాయ్స్, గర్ల్స్, జిల్లా పరిషత్ హై స్కూల్ ఎల్గోయి ఈ 3 పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంజెపిటిబిసిడబ్ల్యూఆర్ఎస్ బాయ్స్, గర్ల్స్, 10/10 జిపిఎ సాధించిన వారిలో భాగ్యలక్ష్మి, పవిత్ర,అంజలి, అంజలి, ప్రణీత్, ప్ర శాంత్, సాయికిరణ్, శివరాజ్, విక్రమ్ సింగ్, అఖిల్‌లు.. జిల్లా పరిషత్ పా ఠశాల కుప్పనగర్లో మిందే భవాని, టీఎస్ఎంఎస్‌లో మహేశ్వరి నిలిచారు.

బైక్, కారు ఢీ.. ఒకరు మృతి

నవతెలంగాణ-రాయపోల్

ఎదురెదురుగా వస్తున్న బైక్, కారు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈఘటన రాయపోల్ మండలం కృష్ణ సాగర్ గ్రామం వద్ద బుధవారం సాయంత్రం జరిగింది. పోలీసులు తెలిపిన వివరా ల ప్రకారం.. మేడ్చల్ జిల్లా మేడ్చల్ మండలం రాజ బొల్లారం గ్రామానికి చెందిన కోటబాబు శేఖర్ ఆయన భార్య జోష్ణ దేవి, ఇద్దరు పిల్లలని తీసుకుని ఏపీ 09 ఏడబ్ల్యు 5778 అనే కారులో తన అత్తగారి ఊరైన రాయపోల్ నుంచి స్వగ్రామానికి బయల్దేరాడు. ఈ క్రమ ంలో కృష్ణసాగర్ గ్రామం వద్దకు రాగానే టీఎస్ 35 బీ 6534 గల ద్విచక్ర వాహనంపై మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా, కీసర మండలం బండ్లగూడ గ్రామానికి చెందిన ప్రేమ్ కుమార్, కుంభ దేవా ఇద్దరు వ్యక్తులు అతి వేగంగా అజాగ్రత్తగా రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న కుంభ దేవ(35) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ప్రేమ్ కుమార్‌కు గాయాలవ్వగా 108 ద్వారా గజ్వేల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కోటబాబు శేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్సై రఘుపతి తెలిపారు.

ఎండు గంజాయి పట్టివేత

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఇద్దరి ఇళ్లలో పోలీసులు చేసిన సోదాల్లో కిలో తొమ్మిది వందల గ్రాముల ఎండు గంజాయి, ఐదుగురు నిందితుల అరెస్టు చేసిన ఘటన పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన రామన్ చౌదరి స్థానికంగా నివాస ముంటూ సెంట్రింగ్,పెయింటింగ్ పనులు చేస్తున్నాడు. కాగా విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రామన్ చౌదరి ఇంట్లో తనిఖీ చేయగా 600 గ్రాముల ఎండు గంజాయి పట్టుబడింది. వెలిమె లలో నివాసముంటున్న కలకత్తాకు చెందిన మిలాన్ అల్దరు, బాబూ లాల్ అల్దర్, బెంగాల్‌కు చెందిన ఇంద్రజిత్తు గుప్తాల వద్ద ఎండుగంజాయి కొను గోలు చేసి బయట విక్రయిస్తున్నట్లు రామన్‌చౌదరి ఒప్పుకున్నాడు. వెలిమ లలో ఉన్న ముగ్గురిని విచారించగా పాటి గ్రామంలో నివాసముంటున ఒరిస్సాకు చెందిన ప్రశాంత్ మఢ్గమి మరో వ్యక్తికి విక్రయిస్తున్నట్లు ఒప్పు కున్నారు. పాటి గ్రామంలో సోదాలు నిర్వహించగా కిలో 300 గ్రాములు స్వాధీనం చేసుకున్నారు. నాలుగు సెల్‌ఫోన్లు, మొత్తం కిలో 900 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకొని ఐదుగురు నిందితులను అరెస్టు చేశా రు. ఎస్ఐ రాజేష్ నాయక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కార్మిక లోకాన్ని కాంగ్రెస్ కాపాడుకుంటుంది

మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు

నవతెలంగాణ-రామచంద్రాపురం

శ్రామిక దోపిడీ, అణచివేతకు గురవుతున్న కార్మిక లోకాన్ని కాపాడుకు నేందుకు కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉంటదని మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు అన్నారు. మేడేను పురస్కరించుకొని శ్రీ కన్వెన్షన్ హాలులో బుధవారం ఐఎన్‌టీయూసీ ఆధ్వ ర్యంలో ఆ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొలుకూరి నరసింహారెడ్డి అధ్యక్షతన మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ అభ్యర్థి నీలం మధు మా ట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభు త్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసి, వారికి అనుకూలంగా ఉన్నా వారికి కట్టబెట్టాలని చూస ్తున్నారని తెలిపారు. అలాగే కార్మిక చట్టాలన్నింటినీ రద్దుచేసి, కొత్త కార్మిక చట్టాలను తెచ్చి యూనియన్ పెట్టుకునే హక్కును, సమ్మె చేసే హక్కులను కాలరాశి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మరోవైపు ప్రభ ుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేసే దిశగా మోదీ ప్రభ ుత్వం పనిచేస్తుందన్నారు. తద్వారా ఉద్యోగులతో పాటు కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం జరిగే పరిస్థితులు నెల కొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ సర్కారు విధానాలను తిప్పి కొట్టేందుకు కార్మికుల తరపున



కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా వారికి అండగా నిలుస్తుంద న్నారు. వాస్తవానికి చాలావరకు కర్మాగారాలను కాంగ్రె స్ నెలకొల్పింద న్నారు. ఇందుకు ఉదాహరణగా దేశ మాజీ ప్రధాని కీర్తిశేషులు ఇందిరాగాంధీ మెదక్ ఎంపీగా ప్రాతినిథ్యం వహిస్తున్న వేళ ఈ ప్రాంతంలో బీహెచ్‌ఈఎల్, బిడీఎల్, ఇక్రిసాట్ తదితర కంపెనీలను ఆమె తీసుకురావడమే అని అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పారిశ్రామిక వాడను నెలకొల్పి ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి జీవనోపాధి కల్పించిన ఘనత మాజీ ప్రధానులు కీర్తిశేషులు నెహ్రూ, ఇందిరా గాంధీ కుటుంబానిదేననిఅన్నారు. రాష్ట్రంలో పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కూడా కార్మిక సంఘాలు, కార్మికుల అణచివేశారని ఆరోపించారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని, రాహుల్ గాంధీ సైతం ప్రకటించిన మేనిఫెస్టోలో కార్మిక లోకానికి పెద్దపీట వేసిన విషయాన్ని గుర్తు చేశారు. పెట్టుబడ ిదారీ వ్యవస్థలను ప్రోత్సహిస్తున్నటువంటి బిజెపి సర్కా రుపై కార్మిక లోకంతో కలిసి పోరాడినందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో కార్మికులంతా సత్తా చాటి బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తాను ఎంపీగా గెలిచ ాక కాంట్రాక్టు కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస ్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. డీసీసీ అధ్యక్షు లు నిర్మల జగ్గారెడ్డి, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ లు మాట్లా డుతూ.. కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం చేస్తున్న ఈ పాలకులకు ఈ పార్లమెంట్ ఎన్నికల ద్వారా బుద్ధి చెప్పా లని సూచించారు. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఐఎన్ టీయూసీ రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు, బీహెచ్‌ఈఎల్ అధ్యక్షులు రహమాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ దుల్లా, రాష్ట్ర ఉపాధ్యక్షులు దామోదర్ రెడ్డి, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ (ఎద్దు మైలారం), అధ్యక్షులు రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గణేష్, వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐఎన్‌టిసి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి నేతలు, కార్మికులతో కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యాలని ప్రమాణం చేయించారు.

రిజర్వేషన్లకు ఆర్ఎస్ఎస్ వ్యతిరేకం



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

ఆర్ఎస్ఎస్ రిజర్వేషన్లకు వ్యతిరేకమని.. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేశారని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు అంటే పదేండ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయి అంటూ బీజేపీని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, ఎంపీ అభ్యర్థి సురేష్ షట్కర్ విమర్శించారు. నారాయ ణఖేడ్ పట్టణంలోని సురేష్ కుమార్ షెట్కర్ నివాస గృహంలో బుధవారం విలేకర్ల సమాఏశం నిర్వహించి మాట్లాడారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఏ ఒక్కరికి ఉద్యోగం ఇవ్వలేదన్నారు. ఒక్కొక్కరి అకౌం ట్లో రూ.15 లక్షల వేస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక్కరికి కూడా వేయలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేశారన్నారు. అంతేకాకుండా మరోమారు అధికారం చేపడ ితే రిజర్వేషన్లు రద్దు చేస్తామంటున్నారన్నారు. కాబట్టి రాజా ్యంగ రక్షణకు పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించా లనా ్నరు. ఇక్కడ ఎంపీగా పోటీ చేస్తున్న బి.బి పటేల్ ఓ బిజినెస్ పటేల్ అంటూ దుయ్యబట్టారు.బిజినెస్‌లు కాపా డుకోవడం కోసమే పూటకొక పార్టీ రంగులు మారుస ్తున్నా రని ఆరోపించారు. ఈ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ ఉండ దని జోష్యం చెప్పారు. సంగారెడ్డి నుంచి అకోల వరకు ఫో ర్ వే లైన్‌కు తానే కృషి చేశానని సురేష్ సెట్కార్ అన్నా రు. కాబట్టి ఈ ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని విజ్ఞప్తి చేశారు. స్పోక్‌పర్సన్ గిరిజ సెట్కార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు రవికుమార్ నాయక్, కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ రాథోడ్ పాల్గొన్నారు.



జోగుపేటలో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలో జహీరాబాద్ పార్లమె ంటు బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌కు మద్దతుగా కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమ ంలో జోగిపేట మాజీ మార్కెట్ చైర్మెన్ డిబి. నాగభూషణం, మాజీ ఎంపీపీ రామ గౌడ్, పట్ట ణ అధ్యక్షులు శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు వీర భద్రరావు, చాపల వెంకటేశం, గోరే, బాబా, నాగరాజు, అశోక్, శంకర్, మల్లేశం, శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన నెలలోనే పింఛన్

నవతెలంగాణ-పటాన్‌చెరు

తమ చందాదారులకు, పింఛనుదారులకు మరింత చేరువయ్యే విధంగా ప్రతీనెల ప్రయాస్ పథకంలో భాగంగా పదవీ విరమణ పొందిన నెలలోనే చందాదారులకు పింఛను పత్రాలను మంజూరు చేస్తున్నట్లు పటాన్ చెరు ప్రాంతీయ భవిష్య నిధి కమీషనర్ విశాల్ అగర్వాల్ తెలియ జేశారు. ఏప్రిల్ నెలలో 31 మందికి పింఛన్లు మంజూరు చేయగా అందులో 14 మందికి పింఛను మంజూరు పత్రా లను బుధవారం పట్టణంలోని ప్రాంతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ప్రాంతీయ భవిష్య నిధి కమిషనరు విశాల్ అగర్వాల్ మాట్లాడుతూ.. యాజమా న్యాలు, చందాదారులు తమకు పింఛను దరఖాస్తు ఫారమ్‌తో పాటుగా ఇతర సంబంధిత పత్రాలు జతచేసి సకాలంలో అందజేసినట్లయితే పదవి విరమణ పొందిన నెల లోనే పింఛను మంజూరు పత్రాలను అందజేయడానికి తమ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారన్నారు. పటా న్‌చెరు ప్రాంతీయ భవిష్య నిధి పరిధిలోని వేర్వేరు పరిశ్రమల్లో పని చేసి పదవి విరమణ పొందిన పలువురు మాట్లాడుతూ.. ఇంతకు ముందులా కాకుండా చందాద ారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పీఎఫ్ అధికారులు అదే నెలలోనే పింఛను మంజూరు పత్రాలను అంద జేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పీఎఫ్ కమీషనర్ ఆర్.శ్రీ దేవి, అకౌంట్స్ అధికారి బి. మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

నవతెలంగాణ-మునిపల్లి

నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్ యాదవ్ కోరారు. మండల ంలోని కంకోల్ గ్రామంలో బుధవారం స్థానిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట ్లాడారు. గత బీఆర్ఎస్ హయాంలో ప్రజల సమస్యలపై తీన్మార్ మల్లన్న అనేక పోరాటాలు చేశారన్నారు. దాంతో అక్రమ కేసులు పెట్టి ఇబ్బందుల గురిచేసారని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తికి కాంగ్రెస్ ప్రభుత్వంలో సరైన ప్రార్ధన కల్పించి ఎమ్మెల్సీ స్థానానికి అవకాశం కల్పించడం పై సీఎం రేవంత్ రెడ్డికి తీన్మార్ మల్లన్న టీం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు ప్రభు, జైపాల్, ఏసు మొజ్ బాయ్ , అబ్దుల్, సత్యారం మొజ్ తదితరులు పాల్గొన్నారు.

గంగారంలో వేసవి యోగా శిక్షణా శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని గంగారం ఉన్నత పాఠశాలలో వేసవి యోగా శిక్షణా శిబిరాన్ని ఎంపీటీసీ కాంతయ్య బుధ వారం ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ.. యోగా ప్రతిరోజు సాధన చేయాలని.. ఆసనాలు, ప్రాణాయామం చేయడం ద్వారా అందరూ ఆరో గ్యంగా ఉండగలుగుతారన్నారు. వేసవిలో ఈ యోగా శిక్ష



ణా శిబిరం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమ ంలో యోగాకోచ్ విజయకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు

నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం | 02-05-2024 | www.navatelangana.com

మేడే దృశ్యమాలిక



















